JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ దిన పత్రిక
JORDAR TELUGU DAILY
అవినీతి అంతం - మా పంతం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో భాగీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్ధి

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం – మా పంతం

కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 292 మంగళవారం, నవంబర్ 10 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ధి
JORDAR TELUGU DAILY
అవినీతి అంతం - మా పంతం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో భాగీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

ఈఎస్ఐ కాంట్రాక్టుల్లో భారీ వ్యత్యాసాలు..

నిధుల దుర్వినియోగంపై విచారణకు డిమాండ్!

- చదరపు అడుగుకు రూ.9.50 నుంచి రూ.136 వరకు చెల్లింపులు.. అధికారుల తీరుపై అనుమానాలు
- లాటరీకి బదులు నామినేషన్ విధానంలో పనుల కేటాయింపు.. రూ.50 కోట్ల వరకు అక్రమాలుంటాయన్న యూడీఎఫ్ ఆరోపణ
- బాధ్యులపై ఏసీబీ విచారణ జరిపి, అదనంగా చెల్లించిన సొమ్మును రికవరీ చేయాలి



హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి


రాష్ట్రంలోని ఉద్యోగుల రాష్ట్ర బీమా (ఈఎస్ఐ) ఆస్పత్రులు, డిస్పెన్సరీల్లో పారిశుద్ధ్య, భద్రతా సేవల కాంట్రాక్టుల కేటాయింపు, చెల్లింపుల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఒకే తరహా సేవలకు వివిధ ప్రాంతాల్లో భారీగా భిన్నమైన ధరలు చెల్లించడం, పారదర్శకంగా జరగాల్సిన కాంట్రాక్టుల కేటాయింపులో నామినేషన్ విధానాన్ని అనుసరించడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరం (యూడీఎఫ్) డిమాండ్ చేసింది.ఫోరం కన్వీనర్ ఎం. శ్రీనివాస్ ఈ మేరకు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం పంపించారు. నాచారం, జీడిమెట్ల, వరంగల్ ఈఎస్ఐ ఆస్పత్రుల్లో జగదీశ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చదరపు అడుగుకు రూ.49.50 చొప్పున చెల్లించేలా 2026 సంవత్సరానికి ఉత్తర్వులు ఇచ్చారని వినతిలో పేర్కొన్నారు. అదే సమయంలో రామచంద్రపురం, నిజామాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్ ఆస్పత్రుల్లో ఇదే తరహా సేవలకు రూ.9.50 మాత్రమే చెల్లిస్తున్నారని వివరించారు. ఈ ధరల వ్యత్యాసంతో ప్రభుత్వంపై సుమారు రూ.30 కోట్ల అదనపు భారం పడే అవకాశం ఉందని ఆరోపించారు.కాంట్రాక్టుల కేటాయింపులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అమలు చేయాల్సిన లాటరీ విధానాన్ని పక్కనపెట్టి, ప్రత్యేక సిఫారసులు, నామినేషన్ పద్ధతిలో కొన్ని సంస్థలకు పనులు అప్పగించారని ఫోరం ఆరోపించింది. ఐఎంఎస్ జాయింట్ డైరెక్టర్ గౌతమ్ సిఫారసుల మేరకు జగదీశ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కాంట్రాక్టులు కేటాయించగా, అప్పటి హైదరాబాద్ కలెక్టర్ హరిచందన అమోదం తెలిపారని వినతిలో ప్రస్తావించింది.రాష్ట్రంలోని పలు ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో చదరపు అడుగుకు రూ.9.50 చెల్లిస్తున్న చోటే మరికొన్ని ఏజెన్సీలకు రూ.72 నుంచి రూ.136 వరకు చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొంది. జగదీశ్ ప్రైవేట్ లిమిటెడ్‌తో పాటు నక్షత్ర, సూత్ర పేర్లతోనూ కాంట్రాక్టులు పొందినట్లు, విజయేంద్ర ఇన్ఫో లిమిటెడ్, భారత్ హ్యూమన్ డెవలప్‌మెంట్ లిమిటెడ్ సంస్థలు కూడా అధిక రేట్లు పొందుతున్నట్లు ఆరోపించింది. ఈ వ్యవహారంలో మొత్తం రూ.45 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు నిధుల దుర్వినియోగం జరిగి ఉండవచ్చని ప్రాథమిక అంచనా వెల్లడించినట్లు తెలిపింది.మరోవైపు కాంట్రాక్ట్ సంస్థలు కార్మికులకు నెలకు రూ.10,400 మాత్రమే వేతనంగా చెల్లిస్తున్నాయని, కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఫోరం ఆరోపించింది. గత మూడేళ్లగా కొందరు కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ ప్రయోజనాలు కూడా అందడం లేదని పేర్కొంది. కాంట్రాక్టు సంస్థలకు అధిక మొత్తాలు చెల్లిస్తున్న పుటికే క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికులకు మాత్రం న్యాయమైన వేతనాలు అందకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది.

ఏసీబీ విచారణకు డిమాండ్

కాంట్రాక్టుల కేటాయింపు, ధరల నిర్ణయం, చెల్లింపులపై అవినీతి నిరోధక శాఖతో సమగ్ర విచారణ జరిపించాలని యూడీఎఫ్ కోరింది. అధిక రేట్ల చెల్లింపులకు సంబంధించిన ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ఇప్పటికే అదనంగా చెల్లించిన మొత్తాలను సంబంధిత ఏనిమిది ఏజెన్సీల నుంచి వసూలు చేయాలని డిమాండ్ చేసింది. అన్ని జిల్లాల్లో లాటరీ విధానాన్ని తప్పనిసరి చేసి, ప్రత్యేక సిఫారసులు, నామినేషన్ పద్ధతిని నిలిపివేయాలని సూచించింది. కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ అందేలా పర్యవేక్షణ పెంచి, అక్రమాలకు పాల్పడినట్లు తేలిన అధికారులు, ఏజెన్సీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామిని కోరింది.

పదవీ విరమణ చేసిన ఉద్యోగిని రికార్డుల్లో చంపేశారు!

- నకిలీ మరణ ధ్రువీకరణతో కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం..
- రూ.13 లక్షల ఒప్పందం.. 14 మంది అరెస్ట్



నల్లగొండ జోర్దార్ ప్రతినిధి

ప్రభుత్వ ఉద్యోగం కోసం పదవీ విరమణ చేసిన వ్యక్తిని విధుల్లో ఉండగానే మరణించినట్లు రికార్డులు సృష్టించి, ఆయన కుమారుడికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇప్పించిన భారీ అక్రమ వ్యవహారం నల్లగొండ జిల్లాలో వెలుగుచూసింది. ఈ కుంభకోణంలో కుటుంబ సభ్యులు, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సహా మొత్తం 14 మందిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు.నకిరేకల్ మండలం ఒగోడు గ్రామానికి చెందిన చామకూరి వెంకటేశ్వర్లు శాలిగౌరారం హైస్కూల్‌లో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేసి 2025 మే 31న పదవీ విరమణ పొందారు. అనారోగ్యంతో అదే ఏడాది నవంబర్ 17న మరణించారు. అయితే ఆయన మే 28నే విధుల్లో ఉండగా మరణించినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, కుమారుడు రాజుకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.ఈ వ్యవహారం కోసం మృతుడి భార్యతో రూ.13 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆధార్ కార్డులో దిద్దుబాటు మార్చి, నల్లగొండ మున్సిపాలిటీ నుంచి నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం పొందినట్లు గుర్తించారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖలోని కొందరు ఉద్యోగులు తప్పుడు విచారణ నివేదికలు రూపొందించి సమర్పించడంతో కుమారుడికి దామరచర్ల హైస్కూల్‌లో కారుణ్య నియామకం లభించినట్లు వెల్లడించారు.మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి 14 మందిని అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి రూ.6 లక్షల నగదు, కంప్యూటర్, ప్రింటర్, 12 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఒక వ్యక్తి పదవీ విరమణ చేసిన తర్వాత మరణించినప్పటికీ, ఉద్యోగంలో ఉండగానే మరణించినట్లు రికార్డులు ఎలా సృష్టించారు? ఈ అక్రమ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది? రూ.13 లక్షలు ఎవరెవరికి చేరాయి? అనే అంశాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

తెలంగాణ దేవాదాయ శాఖలో అధికారుల కొరత..

అస్తవ్యస్తంగా ఆలయాల నిర్వహణ!

- ఒక్కో ఈవోపై రెండు నుంచి ఆరు ఆలయాల అదనపు బాధ్యతలు
- రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కమిషనర్ పోస్టులు
- ఇన్‌చార్జీల పాలనలో కుంటుపడుతున్న ఆలయాల పర్యవేక్షణ
- విధులకు సక్రమంగా హాజరుకాని ఆలయ సిబ్బంది
- క్షేత్రస్థాయి తనిఖీలు, ఆకస్మిక పర్యటనలు కరువు
- దేవాదాయ శాఖలో ప్రక్షాళన చేపట్టి ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్




హైదరాబాద్ జోర్దార్ ఎండోమెంట్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖలో అధికారుల కొరతతో ఆలయాల పరిపాలన అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆలయాలకు పూర్తిస్థాయి కార్యనిర్వాహణ ధికారులు లేకపోవడంతో ఉన్న అధికారులపైనే అదనపు బాధ్యతలు మోపుతున్నారు. ఒక్కో ఈవో రెండు నుంచి ఆరు ఆలయాల వరకు అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి వస్తుండటంతో విధుల నిర్వహణ, ఆలయాల పర్యవేక్షణ క్షీణించి ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పది ఉమ్మడి జిల్లాల పరిధిలో అసిస్టెంట్ కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో అర్హత కలిగిన అధికారుల నియామకం జరగక, ఇన్‌చార్జీలతోనే వ్యవహారాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. సూపరింటెండెంట్లకు అదనపు బాధ్యతలు అప్పగించడం వల్ల క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఆశించిన స్థాయిలో జరగడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్, వరంగల్ ప్రాంతాల్లోని డిప్యూటీ కమిషనర్ల పర్యవేక్షణపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఆలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్నారా? భక్తులకు అందాల్సిన సేవలు సక్రమంగా అందుతున్నాయా? అనే అంశాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అధికారులు ఆదాయ వనరులు ఉన్న వనులపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతూ, సాధారణ పరిపాలనా వ్యవహారాలను నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.రాష్ట్రంలో దేవాదాయ శాఖలో పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించడంతో పాటు ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, అర్హులైన అధికారులను నియమించాలని సామాజికవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలోనూ పరిపాలనా ప్రక్రియ చేపట్టి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, అవసరమైన బదిలీలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంతరెడ్డిని కోరుతున్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందేలా దేవాదాయ శాఖను గాడిలో పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

స్పర్శ్ ఖండన వెనుక అసలు కథేంటి?

కరీంనగర్‌లో విశ్రాంత గెజిటెడ్ హెచ్ఎం కేంద్రంగా అక్రమాల ఆరోపణలు

కొనుగోళ్లు లేకుండానే బిల్లులు.. లక్షల్లో కమీషన్ల దందా? అధికారుల పాత్రపైనా అనుమానాలు



(జోర్దార్ ప్రతినిధి, కరీంనగర్)

స్పర్శ్ వ్యవహారంలో అక్రమాలపై జోర్దార్ వరుస కథనాలు వెలువరించడంతో హైదరాబాద్‌తో పాటు కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోనూ ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌లో ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టి సంబంధిత లావాదేవీలను నిలిపివేయగా, కరీంనగర్‌లో మాత్రం ఎలాంటి సమగ్ర విచారణ లేకుండానే ఖండన విడుదల చేయడం విమర్శలకు దారితీస్తోంది. ఓ విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కంపెనీ పేరుతో కొనుగోళ్ల జరిగినట్లు బిల్లులు సృష్టించి, పాఠశాలలకు రసీదులు జారీ చేస్తూ లక్షల రూపాయల కమీషన్ పొందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు మండలాల్లోని పాఠశాలలకు సొంత దుస్తూరితో వస్తువుల రసీదులు ఇచ్చినట్లు జోర్దార్ సేకరించిన సమాచారం వెల్లడిస్తోంది.అసలు వస్తువులు ఎక్కడ కొనుగోలు చేశారు? ఏ దుకాణం నుంచి సరఫరా చేశారు? కొనుగోళ్లకు సంబంధించిన ఆధారాలు ఏమిటి? అనే అంశాలను పరిశీలించకుండానే జిల్లా యంత్రాంగం ఖండనకు దిగిందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో కొందరు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సహకారం, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని ప్రత్యేక అధికారి పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇన్‌చార్జి డీఈవోపై ఒత్తిళ్లు తెచ్చినట్లు, చైతన్య జైనీ భార్యతలు చేపట్టకుండా తెరవెనుక ప్రయత్నాలు జరిగినట్లు కార్యాలయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కేవలం ఖండనలతో వ్యవహారాన్ని ముగించకుండా, పాఠశాలలు, కాంప్లెక్స్‌ల నుంచి అసలు బిల్లులు తెప్పించి కొనుగోళ్ల రికార్డులను పరిశీలించాలని, విజిలెన్స్ లేదా ఏసీబీతో సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని కమీషన్ల వ్యవహారం నుంచి అధికారుల పాత్ర వరకు సమగ్రంగా దర్యాప్తు చేయించి, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అనుమతులు లేకుండా

మొరం తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు

- నిబంధనలు ఉల్లంఘించే వ్యక్తులపై తో చట్టపరమైన చర్యలు తప్పవు
- తహసీల్దార్ కిరణ్ కుమార్



హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి: హసన్‌పర్తి మండల పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు చేపట్టడం,రవాణా చేయడం,అక్రమంగా నిల్వ చేయడం,దంపింగ్ చేయడం లాంటివి చట్టవిరుద్ధమని తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్ స్పష్టం చేశారు.ఈ మేరకు మండల ంలోని ప్రజలు,కాంట్రాక్టర్లు,వాహన యజమానులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటి ంచాలనిహెచ్చరించారు.మండల పరిధిలో కొందరు వ్యక్తులు,కాంట్రాక్టర్లు, వాహన యజమానులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే మొరం తవ్వకాలు చేపడుతూ,ఇష్టారు సారంగా రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి చర్యల వల్ల ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనతో పాటు సహజ వనరుల దుర్వినియోగం జరిగే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు చేపట్టినా,అక్రమంగా రవాణా చేసినా, నిబంధనలకు విరుద్ధంగా దంపింగ్‌కు పాల్పడినా బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కిరణ్ కుమార్ హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధనలకు సహకరించి, అక్రమ మొరం తవ్వకాలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహ రించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

విచారణ నిర్వహించిన అనంతరం అర్హతలను బట్టి సంబంధిత అధికారులు అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు.అనుమతులు పొందిన తర్వాతే నిర్ణీత నిబంధనలకు అనుగుణంగా మొరం తవ్వకాలు,రవాణా చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు చేపట్టినా,అక్రమంగా రవాణా చేసినా, నిబంధనలకు విరుద్ధంగా దంపింగ్‌కు పాల్పడినా బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కిరణ్ కుమార్ హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధనలకు సహకరించి, అక్రమ మొరం తవ్వకాలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహ రించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ విషయాన్ని కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి వెల్లడించారు.

షిఫ్టెడ్ ఓటర్లే నమోదుకు మరో అవకాశం

- అదనపు కలెక్టర్ చంద్రయ్య



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:ఇటీవల నిర్వహించిన సర్ ప్రక్రియలో భాగంగా, ఓటరు నమోదు కార్యక్రమంలో నిలిచిపోయిన షిఫ్టెడ్ ఓటర్లకు, తిరిగి నమోదు చేసుకునేందుకు ఈనెల 21 వరకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కే చంద్రయ్య, బెల్లంపల్లి ఎమ్మార్వో ఎల్ కృష్ణ, తెలిపారు.

శనివారం వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఓటర్ల ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓటర్ల నమోదులను గుర్తించి వారిని ఏ ఎన్ డి కేటగిరిలో నమోదు చేసి ఉంచారని, వారి ఏమ్మ మరేషన్ ఫారాలను, అన్ కలెక్టబుల్ గా నమోదు చేశారని, ఈ షిఫ్టెడ్ ఓటర్లకు సంబంధించి మళ్లీ క్షేత్రస్థాయిలో సవరణ చేసుకోవడానికి ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందనీ తెలిపారు.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి బెల్లంపల్లి మండల పరిధిలోని ఓటర్లు, వారి బూతు లెవల్ అధికారులను కలిసి సవరణ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

లక్ష్మీపూజ దీపంతో కిరాణా దుకాణం దగ్ధం

రూ.40 వేల నగదు బూడిద



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం హస్నాపూర్‌లో ఆదివారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దత్తరం తన ఇంట్లోనే కిరాణా దుకాణంలో లక్ష్మీపూజ చేసి దీపం వెలిగించగా, ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి దుకాణం పూర్తిగా కాలిపోయింది. పూలు అమ్మగా వచ్చిన రూ.40 వేల నగదు కూడా అగ్నికి ఆహుతైంది. జీవనాధారమైన దుకాణం కాలిపోవడంతో దత్తరం కుటుంబం కన్నీరుమున్నీరైంది. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

ఇదేనా అగ్రకుల అహంకారం?

కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్

రేవూరి శ్వేతకు పీహెచ్‌డీ ప్రదానం

- ఎన్‌ఐటీ గోవా నుంచి డాక్టరేట్.. పలితోధన విజయంపై కిట్స్ యాజమాన్యం, అధ్యాపకుల అభినందనలు



హసన్ పర్తి,జోర్దార్ ప్రతినిధి:కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్)వరంగల్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఏఐ అండ్ ఎంఎల్) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రేవూరి శ్వేతకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్‌ఐటీ), గోవా పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసింది. ఈ విషయాన్ని కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి వెల్లడించారు.

శ్వేత డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ అండ్ దీప్ లెర్నింగ్ మోడల్స్ ఫర్ ఈతజీ బేస్డ్ డిసెప్షన్ డిటెక్షన్' అనే అంశంపై పరిశోధన చేశారు.ఎన్‌ఐటీ గోవా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ. దామోదర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ పరిశోధన పూర్తి చేశారు.ఈ పరిశోధనలో ఈతజీ సిగ్నల్స్ విశ్లేషణ, ఫీచర్ ఇంజనీరింగ్, దీప్ లెర్నింగ్, గ్రాఫ్ కన్వల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్, అటెన్షన్ మెకానిజమ్స్ వంటి అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మోసపూరిత ప్రవర్తనను గుర్తించే ఖచ్చితమైన నమూనాలను అభివృద్ధి చేశారు. ఈ పరిశోధనకు భవిష్యత్తులో న్యూరోసైన్స్, కాగ్నిటివ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో విస్తృతమైన అనువర్తన అవకాశాలు ఉన్నాయని ఫ్రిన్సిపాల్ తెలిపారు.పీహెచ్‌డీ సాధించిన రేవూరి శ్వేతను కిట్స్ వరంగల్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి,అదనపు కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్, ఫ్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డితో పాటు ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు అభినందించారు.

అలాగే విభాగాధిపతి డాక్టర్ ఎ. శ్రీనివాస ప్రభ, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ ఎస్. నరసింహారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది శ్వేతకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

- ఒక కుటుంబాన్ని కాదు.. మొత్తం మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని కించపరిచారా?
- పుట్కూక సర్పంచ్ కమ్మరి రాజబాబు కుటుంబానికి మద్దతుగా మాదగ ఆగ్రహ ధర్నా
- నగరంపల్లికి చెందిన పోరెడ్డి తిరుపతిరెడ్డిపై కులవివక్ష వ్యాఖ్యల ఆరోపణలు
- కులం పేరుతో దూషణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరిక
- బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఏసీపీ మదన రమేష్ హామీతో తాత్కాలికంగా విరమించిన ఆందోళన



నుంధని జోర్దార్ ప్రతినిధి:కులం పేరుతో అవమానిస్తే సహించేది లేదు.. మా ఆత్మగౌరవాన్ని కించపరిస్తే చూస్తూ ఊరుకునేది అంతకంటే లేదు! అంటూ మాదిగ సామాజికవర్గం ఒక్కసారిగా గళమెత్తింది. పుట్కూక గ్రామ సర్పంచ్ కమ్మారి రాజబాబు కుటుంబాన్ని ఉద్దేశించి నగరంపల్లికి చెందిన పోరెడ్డి తిరుపతిరెడ్డి కులవివక్షతో కూడిన అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ముఖ్యంగా "మాదిగ లంజకొడకల్లారా" అంటూ మాట్లాడినట్లు ఆరోపణలు రావడం మాదిగ సామాజికవర్గంలో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఇది ఒక కుటుంబాన్ని అవమానించిన ఘటన మాత్రమే కాదని, ఒక సామాజికవర్గం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా అందోళనకారులు అభివర్ణించారు.

కులం పేరుతో దూషించే ధైర్యం ఎక్కడిది?

రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన గౌరవం కల్పిస్తుంటే ఇంకా కులం పేరుతో మనుషులను కించపరిచే ధోరణి ఏమిటని ఆందోళనకారులు ప్రశ్నించారు. వ్యక్తిగత వివాదాలు ఏమైనా ఉంటే వాటిని వ్యక్తిగతంగానే పరిష్కరించుకోవాలి తప్ప, ఒకరి కులాన్ని, సమాజాన్ని లక్ష్యంగా చేసుకుని అసభ్య పదజాలంతో దూషించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. అగ్రకుల ఆధిపత్య భావజాలంతో మాట్లాడుతున్నారనే విమర్శలు వ్యక్తం చేశారు. కులం ఆధారంగా ఎవరు ఎక్కువ కాదు.. ఎవరు తక్కువ కాదు.. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం ఉందని స్పష్టం చేశారు.

సర్పంచ్ కుటుంబానికి అండగా.. వీధుల్లోకి మాదిగలు

పుట్కూక సర్పంచ్ కమ్మారి రాజబాబు కుటుంబానికి మద్దతుగా సోమవారం మధ్యాహ్నం సుమారు 2 గంటలకు గ్రామంలో ధర్నా నిర్వహించారు. శ్రీశైలం నాయకత్వంలో జరిగిన ఈ ఆందోళనలో పలువురు పాల్గొని కులవివక్ష వ్యాఖ్యలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఒక ప్రజాప్రతినిధి కుటుంబానికే ఇలాంటి అవమానాలు ఎదురైతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కులం పేరుతో దూషించే వారికి చట్టం అంటే భయం ఉండాలని, ఇలాంటి వ్యవహారాలను అధికారులు సాధారణ వివాదాలుగా పరిగణించకూడదని డిమాండ్ చేశారు.

మాటలతో సరిపెట్టొద్దు.. చట్టం తన పని చేయాలి!

కులవివక్షతో కూడిన వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోరెడ్డి తిరుపతిరెడ్డి వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ఆందోళనకారులు కోరారు. ఆరోపణలు వాస్తవమని నిర్ధారణ అయితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం సహా వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం హామీలతో సమస్యను పక్కన పెట్టకుండా, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

ఏసీపీ హామీతో తాత్కాలిక విరమణ

ధర్నా విషయం తెలుసుకున్న ఏసీపీ మదత రమేష్ అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన అంతాలను పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకారులు తాత్కాలికంగా శాంతించారు. అయితే అధికారులు ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చాలని, విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావాలని వారు కోరుతున్నారు.

ఇది ఒక్క రాజబాబు కుటుంబం సమస్య కాదు.. సమాజం స్పందించాల్సిన అంశం!

కులం పేరుతో ఒకరిని అవమానించడం వ్యక్తిగత దూషణగా మాత్రమే మిగిలిపోదు. అది సమానత్వం, మానవ గౌరవం అనే రాజ్యాంగ విలువలపై దాడి చేసినట్లవుతుంది. అందుకే ఈ ఘటనపై మాదిగ సామాజికవర్గంతో పాటు ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు, కులవివక్షకు వ్యతిరేకంగా నిలబడే ప్రతి ఒక్కరూ స్పందించాలని ఆందోళనకారులు పిలుపునిచ్చారు.కులం చూసి గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు.. కానీ కులం పేరుతో అవమానించే హక్కు ఎవరికీ లేదు!

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిగి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని ఆందోళనకారులు స్పష్టం చేశారు.

పెన్షనర్లకు చేరువగా డిజిటల్ సేవలు..

లైవ్ సర్టిఫికెట్ శిబిరం ప్రారంభం





- సీఎంపీఎఫ్, సింగరేణి సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రత్యేక కార్యక్రమం
- ఉమంగ్ యాప్ ద్వారా ఇంటి నుంచే జీవన ధ్రువీకరణకు అవకాశం
- శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీఎం, కమిషనర్ పిలుపు

రామగిరి జోర్దార్ ప్రతినిధి:సింగరేణి ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లకు లైవ్ సర్టిఫికెట్ సమర్పణ ప్రక్రియను సులభతరం చేసేందుకు సీఎంపీఎఫ్, సింగరేణి సంస్థలు సంయుక్తంగా ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్-5.0లో భాగంగా సోమవారం రామగుండం-3 ఏరియా సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో ప్రారంభమైన ఈ శిబిరం రెండు రోజుల పాటు కొనసాగనుంది.ఈ శిబిరాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎం.రామ్మోహన్, సీఎంపీఎఫ్ కమిషనర్ డాక్టర్ కె.గోవర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో తప్పనిసరిగా తమ లైవ్ సర్టిఫికెట్ సమర్పించాలని సూచించారు. పెన్షనర్లు ఈ ప్రక్రియ కోసం ఇబ్బందులు పడకుండా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంపీఎఫ్, సింగరేణి సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.లైవ్ సర్టిఫికెట్‌ను మొబైల్‌లోని ఉమంగ్ (UMANG) యాప్ ద్వారా కూడా సమర్పించుకునే అవకాశం ఉందని, డిజిటల్ విధానాన్ని పెన్షనర్లు వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా వయోభారంతో కార్యాలయాలకు రావడానికి ఇబ్బందులు పడేవారు ఈ సాంకేతిక సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చని వివరించారు.సోమవారం ప్రారంభమైన ఈ శిబిరం మంగళవారం కూడా కొనసాగుతుందని, రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలతో పాటు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న సింగరేణి పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకుడు ఎం.రామచంద్రరెడ్డి, ప్రాతినిధ్య సంఘం నాయకుడు కోల రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి ఎం.డి.అసిఫ్, ఇతర అధికారులు, సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఐహెచ్‌లో ఎండీ సీటు సాధించిన

మడిపల్లి యువ వైద్యుడు



- సాయికృష్ణను సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన యువ వైద్యుడు పాల కుర్తి సాయికృష్ణ ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి (ఎన్‌ఐహెచ్)లో ఎండీ సీటు సాధించడం అభినంద నీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు అన్నారు.ఈ సందర్భంగా సాయికృష్ణతో పాటు అయన తల్లిదండ్రులు పాలకుర్తి కళ్యాణి, రమేష్‌లను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో కష్టపడి చదివి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలో ఎండీ సీటు సాధించడం సాధారణ విషయం కాదన్నారు. సాయికృష్ణ పట్టుదల, కృషితో పాటు తల్లిదండ్రుల త్యాగం, గురువుల ఆశీస్సులు ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి పేద ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.సాయికృష్ణ విజయానికి సహకరించిన మాజీ సర్పంచ్ బిర్ర సుమలత, విజయ్ కుమార్, ఉపసర్పంచ్ కాందారి ప్రవీణ్‌లకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువకులు గ్రామ ప్రజలు పాల్గొని సాయికృష్ణను అభినందించారు.

బుగ్గ దేవాలయానికి పెరిగిన భక్తుల తాకిడి



వెల్గంపల్లి జోర్దార్ ప్రతినిధి:దీపావళి అనంతరం కార్తీక మాస సోమవారాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా వెల్గంపల్లి మండల కన్నాల శివారులోని అటవీ ప్రాంతంలో కొలువైన బుగ్గ రాజ రాజేశ్వర స్వామి దేవాలయానికి సోమవారం భక్తుల తాకిడి అనూహ్యంగా పెరిగింది.
పవిత్రంగా భావించే కార్తీక సోమవారం తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, నిర్వహించారు.
ప్రశాంతమైన వాతావరణంలో అటవీ ప్రాంతంలో వెలసిన ఈ దేవాలయం గర్భగుడిలో మూడు గుట్టల క్రింది నుండి నీటి ధార నిరంతరం శివలింగంపై పడడం ఈ దేవాలయం ప్రత్యేకత.
సోమవారం తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయాన్ని చేరుకొని, స్థానిక పవిత్రమైన కోనేటిలో స్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు.
భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.

మృతిచెందిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు

ఆర్థిక సహాయం అందించిన,యూనియన్ నాయకులు





వెల్గంపల్లి జోర్దార్ ప్రతినిధి:మంచిర్యాల జిల్లా వెల్గంపల్లి పట్టణంలో వెల్గంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మృతి చెందిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు సోమవారం ఆర్థిక సహాయం అందించారు.
ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ, పట్టణంలోని సంబర్ 2 ఇంజ్జెనికు చెందిన ఆటో డ్రైవర్ శ్రీనివాస్, అనారోగ్యంతో మృతిచెందగా, 11వ రోజు కర్మ క్రమానికి 3 వేల రూపాయలు, రదగంబాల బస్తీకి చెందిన ఆటో డ్రైవర్ దాసరి కుమారస్వామి మృతి చెందగా, యూనియన్‌లో సభ్యత్వం పొంది ఉన్నందున ఆయన కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం యూనియన్ సభ్యుల సమక్షంలో అందించినట్లు తెలిపారు.
ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ప్రభుత్వం అందిస్తామన్న నెలవారీ పారితోషకం అందించకుండా మోసం చేశారని, ఇప్పటికైనా నెలవారీ పారితోషికం అందించి ఆదుకోవాలని, ఇంత క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆటో యూనియన్ సభ్యులకు, డ్రైవర్లకు, మృతి చెందిన వారి కుటుంబాలకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నామని, ఇకముందు కూడా అందిస్తామని,
యూనియన్ సభ్యులు సైతం సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు మల్లికార్జున్, యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లు, ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అంబులెన్స్ లను ప్రారంభించిన

ఎమ్మెల్యే, కలెక్టర్



మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా కొనుగోలు చేసిన రెండు అంబులెన్స్ లను మంచిర్యాల జిల్లా కలక్టర్ కుమార్ దీపక్, స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావులు, సోమవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన, వైద్య సేవలు అందించేందుకు, క్షతగాత్రులను ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని తరలించేందుకు ఈ వాహనాలను, డిఎం ఎఫ్ టి, నిధుల నుండి 20 లక్షల రూపాయల కేటాయించి కొనుగోలు చేసినట్లు తెలిపారు.
ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరిచేందుకు, సత్వరమే వైద్య సేవలు అందించేందుకు ఇవి ఎంతగానో తోడ్పడతాయని, ప్రజలకు ప్రభుత్వం అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు కృతనిశ్చయంతో ఉందని అన్నారు.
రానున్న రోజుల్లో నియోజకవర్గ ప్రజలకు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నత వైద్య సేవలు అందించేందుకు అత్యవసరమైన వెంటిలేటర్ వంటి అన్ని రకాల వైద్య పరికరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నానని, ఇంకో సంవత్సరం కాలంలో ప్రస్తుతం నిర్మిస్తున్న నూతన ఆసుపత్రిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ ధరణి మధు కర్, డిప్యూటీ మేయర్ సజ్జ రమ్య మహేష్, మార్కె ట్ కమిటీ వైర్మన్ రామగిరి బాబ్జీ, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో

ఉర్దూ దినోత్సవ వేడుకలు



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉర్దూ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.అతిక్ బేగం ఉర్దూ భాష మూలాలు, విశిష్టత, ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. అధ్యాపకుడు సమీర్ ఉర్దూ భాష గొప్పతనాన్ని, సాహిత్య విలువలను తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఫుు గణపతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

పి డి ఎస్ యు ఆవిర్భావ దినోత్సవం

జెండా ఆవిష్కరణ



జోర్దార్ ముక్తార్ ప్రతినిధి:పీడీఎస్ యు రెండవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జార్జి రెడ్డి చిత్రపటంతో కూడిన ఎర్రజెండాను విద్యార్థి నాయకులు, యువకుల సమక్షంలో ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థి ఉద్యమాల ప్రాధాన్యత, విద్యార్థుల హక్కులు, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు మరియు వాటి పరిష్కారం కోసం విద్యార్థుల ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం గురించి చర్చించడం జరిగింది.జార్జి రెడ్డి ఆశయాలు, విద్యార్థి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ధనుష్ వర్ధన్ ,రాజ్ కుమార్ ,శ్రీజన్ , శ్రీనివాస్,యువకులు ,సాగర్ ,రాణప్రతాప్,మధుకర్ మరియు జార్జి రెడ్డి పీడీఎస్ యు నాయకులు పాల్గొన్నారు.

తుపాన్ బాధిత రైతులకు

నష్టపరిహారం చెల్లించాలి



■ వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించాలి
■ ఏఐయూకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము

భద్రాద్రి కొత్తగూడెం,జోర్దార్ ప్రతినిధి:ముసురు తుపాన్ కారణంగా దమ్మపేట మండలంలో భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమరవాది రాము డిమాండ్ చేశారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో దమ్మపేటలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాము, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పొల్బురు డివిజన్ కార్యదర్శి గోకిన పల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. పంటలు దెబ్బతిని రైతులు అప్పుల భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ పనులు లేక కూలీలు ఉపాధి కోల్పోయారని అన్నారు. ప్రభుత్వం గ్రామాల వారీగా పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి, వరి పంటకు ఎకరాకు రూ.50 వేలు, ఇతర పంటలకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలని కోరారు. అలాగే రైతుల పంట రుణాలు మాఫీ చేసి, వడ్డీ లేని కొత్త రుణాలు అందించాలని, వ్యవసాయ కూలీలకు రోజుకు రూ.800 కూలీతో ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐయూకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి కిషోర్,నాయకులు తోడం దుర్గమ్మ, పండూరి వీర బాబు,తామా రాములు,కుంజా కాంతారావు, తెల్లం నగేష్, బొగ్గం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో అల్టి పెట్టుకున్న

నీటి సమస్యను పరిష్కరించని అధికారులు



■ నెలలు గడుస్తున్న పట్టించుకోరా ?
■ ప్రశ్నిస్తున్న ఎం సి పి ఐ యు, నాయకులు.

వెల్గంపల్లి జోర్దార్ ప్రతినిధి: వెల్గంపల్లి పట్టణ 28వ వార్డు లో మిషన్ భగీరథ పైప్లైన్ ఏర్పాటు చేయాలని, ఎంపీడీఓ మహేందర్,కు గత ఆగస్టు నెలలో ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు ఇచ్చినామని, ఇప్పటివరకు సమస్య పరిష్కరించలేదని, రెండవసారి దరఖాస్తు చేసుకున్న అధికారుల నుండి సమాధానం లేదని, నెలలు గడుస్తున్న అధికారులు సమస్యను పరిష్కరించడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారో తెలపాలని ఎంసిపిఐయు నాయకులు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో పరిష్కృతకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం, కేవలం కాగితాలకే పరిమితం అయిందని, గత ప్రజావాణి కార్యక్రమంలో ఆగస్టులో మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైపులైను నిర్మించి మంచినీటి సౌకర్యం కల్పించాలని దరఖాస్తు చేస్తే ఇంతవరకు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. దరఖాస్తును సంబంధిత అధికారులు కనీసం పరిశీలించలేదని, ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అధికారుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ, ఎన్నిసార్లు తిరిగినా, నిర్లక్ష్యపు సమాధానలే తప్ప, సమస్య పరిష్కారం కాలేదని అచేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రజల చెంతకు పాలన అంటుందని, క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులకే, పరిష్కారం లేకపోతే, సామాన్యుడికి న్యాయం ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తు పై విచారణ జరపాలని, నిర్లక్ష్యం తో వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోని, 28వ వార్డు ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, లేనిలో 28వ వార్డు ప్రజల ఎదనీ కలుపుకొని మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, వెల్లంపల్లి మండల కార్యదర్శి తొగరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి టీచర్స్ అసోసియేషన్

15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



■ ఆదివాసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

ఎటపాక,(ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో):ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎటపాకలో ఘనంగా నిర్వహించారు. మండల సహాధ్యక్షులు మానే ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏటీఏ రాష్ట్ర సహాధ్యక్షులు కణితి శేఖర్ హాజరై సంఘ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కులు, చట్టాల అమలు కోసం ఏటీఏ నిరంతరం పోరాడుతోందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు, జీఓ ఎంఎస్ నంబర్ 3 స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం తీసుకురావడమే సంఘ భవిష్యత్తు లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం ఆదివాసి ఉపాధ్యాయులతో ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కణితి రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి కాకా రాజు, మండల ప్రధాన కార్యదర్శి అవక నాగేశ్వరరావు, కోశాధికారి కుర్రం రాకేష్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు,సంఘ నాయకులు పాల్గొన్నారు.

టేకుమట్ల మండలంలో ఘనంగా

ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకలు



టేకుమట్ల, జోర్దార్ ప్రతినిధి: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలను టేకుమట్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కేక్ కట్ చేయగా, నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాల్లోనూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేడుకలు నిర్వహించారు. దీంతో మండలవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లిలో ఎమ్మెల్యే గండ్ర

జన్మదిన వేడుకలు



మొగుళ్ళపల్లి,జోర్దార్ ప్రతినిధి:మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చాట్ల విజయ--రవీందర్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే స్వయంగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి, ఎమ్మెల్యేకు కేక్ తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లా డుతూ గండ్ర సత్యనారాయణ రావు ప్రజాసేవకు అంకితమై, సింగరేణి కార్మికులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన ఆయురా రోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైర్మన్ సంపెళ్ల నర్సింగారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ రఫీ, జిల్లా నాయకులు తక్కళ్లపల్లి రాజు, ఏలేటి శివారెడ్డి, అల్లె సాంబయ్య, టౌన్ అధ్యక్షుడు రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీల రాజు,కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ,ప్రభుత్వ పాఠశాలల్లో

అధికారులు తనిఖీలు చేయాలి

■ ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



నర్సంపేట,జోర్దార్ ప్రతినిధి:నర్సంపేట మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలను మండల స్థాయి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గద్దం సుభద్ర కోరారు.ఈ మేరకు సోమవారం మండల ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. వారంలో కనీసం ఒకరోజైనా తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, వైద్యాధికారులు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి మధ్యాహ్న భోజనం, ఎ
* ల్లకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎంపీడీవో, తహసీల్దార్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలిన
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:కొడంగల్‌లో నిర్వహించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమావేశానికి కంకణాలపల్లి గ్రామం నుంచి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రత్యేక ఆర్టీసీ బస్సులో తరలివెళ్లారు. గ్రామ సర్పంచ్ పట్లోళ్ల రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు చేశారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజలకు వరం లాంటిదని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు
కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

■ ఎమ్మెల్యే జారె



భద్రాద్రి కొత్తగూడెం,జోర్దార్ ప్రతినిధి:సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 87 మంది లబ్ధిదారులకు రూ.87.10 లక్షల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, మరో 36 మందికి రూ.15.60 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మురుగు తుఫాన్‌తో దెబ్బతిన్న రహదారులు, చెరువుల పునరుద్ధరణకు నిధులు కేటాయించి పనులు చేపట్టినట్లు వెల్లడించారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలని
దళితుల రాస్తారోకో



■ ఉపసర్పంచ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్

జోర్దార్ ముత్తారం ప్రతినిధి:పుట్టపాక గ్రామ సర్పంచ్ కస్సూరి రాజబాపు, ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసి దుర్భాషలాడిన నగరపల్లి ఉపసర్పంచ్ తిరువతిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని దళితులు డిమాండ్ చేశారు. ఆయనకు సహకరించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పుట్టపాక ప్రధాన రహదారిపై గంటపాటు రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కస్సూరి రాజబాపు కుటుంబానికి దళిత నాయకులు సంఘీభావం తెలిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ం

ఈ ఆందోళనలో మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు చెందిన నాయకులు, దళితులు పాల్గొన్నారు.

రూ.35 లక్షలతో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన



భద్రాద్రి కొత్తగూడెం,జోర్దార్ ప్రతినిధి:దమ్మపేట మండలం నెమలిపేట గ్రామంలో వర్షాకాల ముంపు సమస్య పరిష్కారానికి రూ.35 లక్షలతో కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. పాత బ్రిడ్జి ఇరుకుగా ఉండటంతో వర్షపు నీరు సక్రమంగా వెళ్లక గ్రామం ముంపునకు గురవుతున్న సమస్యను పరిష్కరించేందుకు ఈ నిర్మాణం చేపట్టారు.

అలాగే కాలువకు ఇరువైపులా కాంక్రీట్ గోడల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, సర్పంచ్ వగడాల రమాదేవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

■ జోగు రామన్న



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:జేల మార్కెట్లో 20 రోజులుగా పత్తి కొనుగోళ్లు ప్రారంభించకపోవడంపై మాజీ మంత్రి జోగు రామన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బేలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే సోమవారం లోగా కొనుగోళ్లు ప్రారంభించకపోతే రైతులతో కలిసి భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. వర్షాభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, బీజేపీ నేతలు స్పందించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ నాయకుల విమర్శలకు బీఆర్ఎస్ కౌంటర్..
అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?



టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:టేకుమట్ల మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై చేసిన విమర్శలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ హితవు పలికారు. టేకుమట్ల మండలం నుంచి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందన్న ఆరోపణలపై కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేవాలయం పేరుతో ఇసుక తరలింపు జరుగుతోందన్న అంశంపైనా స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు. భూపాలపల్లిలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రజల సహకారంతో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారని గుర్తుచేశారు. ఆలయ అంశాన్ని రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుపై నియోజకవర్గంలో వినిపిస్తున్న ఆరోపణలకు ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం, బియ్యం అక్రమ తరలింపు, వ్యాపారులు కాంట్రాక్టర్లను బెదిరించి వసూళ్లకు పాల్పడ్డారన్న ఆరోపణలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ సామగ్రి తరలింపు, రోడ్డు కాంట్రాక్టర్‌ను బెదిరించారన్న ఆరోపణలు, భూదందాలు, ఇసుక వ్యాపారాలు వంటి అంశాలపై కాంగ్రెస్ నాయకులు వివరణ ఇవ్వాలని ఆరు ప్రశ్నలు సంధించారు.

తమ నాయకులపై చేసిన ఆరోపణలపై ఆధారాలతో చర్చించేందుకు బీఆర్ ఎస్ సిద్ధంగా ఉందని, అదే విధంగా కాంగ్రెస్ నాయకులపై వస్తున్న ఆరోపణలపైనా బహిరంగ చర్చ జరగాలని సవాల్ విసిరారు.

అధికార పార్టీ గా ప్రజా సమస్యలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులపై ఉందని, విమర్శలతో ప్రజా సమస్యలు పరిష్కారం కావని సట్ల రవిగౌడ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, నాయకులు పోతనవేణి బలయ్య, ఆది రమ్ము, పింగిలి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బొడ్డు సదానందం, గువ్వాడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ కూరగాయలతో
పిల్లలకు పౌష్టికాహారం



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలంలోని టీ డబ్ల్యూ ఏపీస్ బుధికసా పాఠశాల న్యూట్రి గార్డెన్ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. పాఠశాల ఉపాధ్యాయులు ఆత్రం లక్ష్మన్ అధ్వర్యంలో 4 రకాల సేంద్రియ కూరగాయలను పండిస్తున్నారు. రోజూ తాజాగా కోసిన వంకాయ, టమాట, తోటకూర, పాలకూర వండివి నేరుగా మధ్యాహ్న భోజనంలో వాడుతున్నారు. దీనివల్ల పిల్లలకు రోజూ 50-100 గ్రాముల తాజా ఆకుకూరలు, కూరగాయలు అందుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్ నిర్వహణ తప్పనిసరి అని విద్యాశాఖ ఆదేశాలు ఉన్న నేపథ్యంలో, బుధికసా పాఠశాల 100% నిర్వహించడం అభినందనీయమని ఎస్సీ ఆర్ఓ కే. ఈటా అన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు,పత్తి దగ్ధం



■ నిరుపేద కుటుంబానికి తీరని నష్టం
■ ఆదుకోవాలని వేడుకోలు

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం తోపం తండాలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఇల్లు, నిల్వ ఉంచిన పత్తి పూర్తిగా దగ్ధమయ్యాయి.ఈ ప్రమాదంలో బాధిత కుటుంబం సర్వస్వం కోల్పోయింది.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని తక్షణ ఆర్థిక సాయం అంది చచందర్ పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, పత్తికి నష్టపరిహారం చెల్లించాలని గ్రామ సర్పంచ్ జితేందర్ జాదవ్ కోరారు.

మహిళా,శిశు సంక్షేమ శాఖకు
పూర్తిస్థాయి అధికారి ఎప్పుడు?



■ డిప్యూటేషన్‌లో కొనసాగుతున్న అధికారుల ప్రయత్నాలు?

జోర్దార్ ముత్తారం ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ (డీడబ్ల్యూ) పోస్టింగ్ వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. జిల్లా స్థాయిలో కీలకమైన ఈ శాఖకు పూర్తిస్థాయి అధికారి నియామకంపై ఆసక్తి నెలకొంది.ప్రస్తుతం డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు సైతం ఈ పోస్టుపై ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.మహిళలు, చిన్నారుల సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు, అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ వంటి కీలక బాధ్యతలు నిర్వహించే ఈ శాఖకు సమర్థవంతమైన అధికారి అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి కీలక శాఖలో పోస్టింగ్ విషయంలో అర్హత, అనుభవం, సీనియారిటీతో పాటు ప్రభుత్వ నిబంధనలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.డిప్యూటేషన్‌పై కొనసాగుతున్న అధికారుల విషయంలో నిబంధనలు ఏమి చెబుతున్నాయి?డీడబ్ల్యూ ఓ పోస్టింగ్‌కు అర్హులవరు? పూర్తిస్థాయి నియామకంపై ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారు? అనే అంశాలపై అధికార వర్గాల్లో ఆసక్తి నెలకొంది.జిల్లాలో మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరు మరింత మెరుగుపడాలంటే సమర్థత,
పారదర్శకతకు పెద్దపీట వేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు



కమలాపూర్,జోర్దార్ ప్రతినిధి:కమలాపూర్ మండలం గూనిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహాల్లో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి, బాణ సంచా కాల్చి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.

ఎన్నో ఏళ్ల తర్వాత సొంతింటి కల నెర వేరడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాలల చైతన్య మహా గర్జన వాల్
పోస్టర్ ఆవిష్కరణ



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఈ నెల 15న ఆదిలాబాద్‌లోని కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మాల చైతన్య మహాగర్జన వాల్‌పోస్టర్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లాధ్యక్షుడు జోగు రామన్న పట్టణంలోని ఆయన నివాసంలో సోమవారం ఆవిష్కరించారు.

ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ సవరణతో మాలలకు జరిగిన అన్యాయాన్ని వివరించినట్లు మాలల కోఆర్డినేషన్ ఫోరం సభ్యులు తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి మాలలకు న్యాయం చేయాలని జోగు రామన్న కోరారు.

బాధితుల సమస్యలను
త్వరితగతిన పరిష్కరించాలి



■ ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:బాధితుల సమస్యల పరిష్కారానికి పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా 18 మంది తమ సమస్యలను ఎస్పీకి విన్నవించారు.

ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

వన్నెతగ్గని సుమాలే పుస్తకాలు



మట్టి సుగంధాలను వెదజల్లుతున్న
కుసుమాలంటే ఇష్టం
అపూర్వమైన అక్షర పరిమళాలను
ప్రపంచమంతా వెదజల్లుతున్న
పుస్తకాలంటే మరింత ఇష్టం
సుకుమారమైన సుమల సౌందర్యం
కాలంగర్భంలో కలిసి పోవచ్చును
అవి వికసించినంత సేపు
మనల్ని సమ్మోహన పరుస్తాయి
జీవనోత్సాహానికి ప్రతికలవి
స్ఫూర్తి వంతమైన అక్షర గాథలతో
పుస్తకాలు మనకు ప్రేరణగా నిలుస్తాయి
మానవ జీవితానికి బహుమతులు
వన్నెతగ్గని సుమలవంటి పుస్తకాలు.



గోపగాని రవీందర్
9440979882

అధికారుల గైర్వాజరుతో

వెలవెల బోయిన ప్రజావాణి కార్యక్రమం



■ ఫిర్యాదులు చేసేందుకు వచ్చిన ప్రజలకు నిరాశే మిగిలింది

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం అధికారుల గైర్హాజరుతో వెలవెలబోయింది. తమ సమస్యలు పరిష్కార మవుతాయనే ఆశతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు అధికారుల అందుబాటులో లేకపోవడంతో నిరాశ ఎదురైంది.ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించాల్సిన అధికారులు కార్యక్రమానికి హాజరుకాకపోవడంపై ప్రజలు ఆసహనం వ్యక్తం చేశారు.ప్రజావాణి నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని విమర్శించారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పని సరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



వరంగల్,జోర్దార్ ప్రతినిధి:ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 56 దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎల్. కిషోర్ కుమార్, వై.వి. గణేష్, డీఆర్ఓ విజయలక్ష్మి, జడ్పీ సీతఈ వసంత తదితర అధికారులు పాల్గొన్నారు.

శ్రీ కరమ్ ..శుభకరం ..కార్తీకం

కార్తీక మాసం లో ప్రతి పల్లె పట్టణం నగరంలోని ఆలయాలు హరిహరుల నామస్మరణతో మార్మోగ నున్నాయి.
రాత్రిళ్లు దీపాల వెలుగులు విరజిమ్మనున్నాయి. ఎంతో పవిత్రంగా భావించే కార్తీక మాసం నేటి నుండి ప్రారంభమైంది. శివకేశవులకు ప్రీతికర మైన మాసం వచ్చే నెల 01వరకు కొనసాగనున్నది. ఈనెల రోజులు శైవ, వైష్ణవ క్షేత్రాలు పూజలు, భక్తుల సందడికి కేటకిటలాడనున్నాయి కార్తీక మాసానికి సమానమైన మాసం లేదు. శ్రీమహావిష్ణువుకు సమానదేవుడు లేదు. వేదంతో సమానమైన శాస్త్రం లేదు. గంగతో సమానమైన తీర్థము లేదు..' సనాతన హిందూ ధర్మంలో కార్తీక మాసం విశిష్ట అర్థం చేసుకోవచ్చు. హైందవ మతంలో ఉత్తరాయణంలో మాఘ మాసం, దక్షిణాయనంలో కార్తీక మాసానికి ఎంతో విశిష్ట ఉంది. నేటి నుంచి కార్తీక మాసం ప్రారంభం కానుంది.
కార్తీకం తెలుగు మాసాల్లో చాలా ప్రత్యేకమైంది. దీన్ని ఆర్థిక పరమైన మాసంగా, ప్రతిరోజూ వర్ధంతినంగా భావిస్తారు. పౌర్ణమి నాటి చంద్రుడు కృత్తిక నక్షత్రం సమీపంలో ఉదంటం వల్ల ఈ మాసానికి కార్తీక మాసంగా పేరు వచ్చింది. నెల రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేయనున్నారు.
ఊరూరా శివాలయాలను ముస్తాబు చేస్తున్నారు. ప్రతి రోజూ ఉపవాసంతో పాటుగా దానాలు చేయడం రాత్రిళ్లు దీపాలు వెలిగించి శివున్ని పూజిస్తారు. అలాంటి పవిత్ర కార్తీక మాసం ఈ సంవత్సరం దీపావళి మరుసటి రోజున సోమవారం ప్రారంభం కాగా డిసెంబర్ 8 న ముగియ నున్నది. ఈనెల రోజులు అత్యంత విశిష్ట కలిగి ఉంటాయి.
స్నానాలు, వ్రతాలకు శుభకరం. అయ్యప్ప దీక్ష కూడా ఈ నెలలోనే ప్రారంభమై మకర సంక్రాంతి వరకు కొనసాగుతుంది. హరిహరులను ఇద్దరినీ పూజించడం జరుగుతుంది. ఈ మాసంలో నారాయణ, కేదారేశ్వర స్వామి వ్రతాలు చేసుకుంటారు. ఏకాదశి, ద్వాదశి సోమవారాలు, పౌర్ణమి సోమవారం రోజు నియమ నిష్ఠలతో



ఉపవాసం ఉండి 365ఒత్తులతో చేసే దీపారాధనతో పుణ్యఫలం సిద్ధిస్తుందని నమ్మకం. నువ్వుల నూనె దీపారాధనకు తప్ప ఏ అవసరాలకూ వాడకూడదు.దీపారాధనకు చాలా విశిష్టత ఉంది. ఒక్కరోజు దీపం వెలిగిస్తే ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుందని నమ్మకం.
ఆజ్ఞాన చీకట్లను తొలగించి జ్ఞానం అనే వెలుగులు నింపుకోవాలన్నదే దీపం ప్రత్యేకత. నలుగుతో స్నానం చేయరాదు. మహిళలకు ప్రత్యేకమైనదిగా కార్తీక మాసం నిలిచిపోతుంది. ఉసిరి చెట్టుకింద దీపాలను వెలిగించి పూజలు చేసుకుంటారు. ఉదయం, సాయంత్రం దీపారాధన చేస్తే చాలా మంచిది. సూర్యోదయం కంటే ముందుగా లేచి స్నానం చేయాలి. సోమవారాలు అత్యంత పవిత్రం. కనీసం సోమవారాలు పూజలు చేసినా ఫలం లభిస్తుంది. ఈసారి నాలుగు కార్తీక సోమవారాలు ఉంటాయి. శివుడికి ప్రత్యేకంగా రుద్రాభిషేకం, లక్షబిల్వార్చ, అమ్మవారికి లక్షకుంకుమార్చన జరిపిస్తారు.
నవంబర్ 11 న యమ ద్వితీయ భగినీ హస్త భోజనం, 13 న నాగుల చవితి, నవంబర్ 14 నాగ పంచమి 15 న సుబ్రమణ్య షష్ఠి ,నవంబర్ 16 మొదటి కార్తీక సోమవారం 17 న గోపాష్టమి 20 న ఉత్థన ఏకాదశి 21 న క్షీరాబ్ధి ద్వాదశి 22 ప్రదోష వ్రతం 24 న కార్తీక పౌర్ణమి గురునానక్ జయంతి 30 న మూడవ సోమవారం డిసెంబర్ 4 న ఉత్పన్న ఏకాదశి డిసెంబర్ 8 న కార్తీక మాసం ముగింపు పుటుంది మాసంలో చాలా మంది మద్యం,మాంసాహారానికి దూరంగా ఉంటారు.

- తేలికైన ఆహారం భుజించడం
- ఉప్పు, వెల్లుల్లి తీసుకోవద్దు.
- పాలు, పండ్లు భుజించవచ్చు.
- రాత్రి భోజనం చేయకూడదు. అబద్ధాలు, వైబదూషణ చేయరాదు.

అనత్యాలు మాట్లాడకూడదని, తప్పుడు పనులు చేస్తే పాపమని పురాణాలు చెబుతున్నాయి.
ఓం నమశివాయ హర హర మహాదేవ్ శంభో శంకర

నవంబర్ 10 నుండి కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా

కామిడి సతీశ్ రెడ్డి
భూపాల్ పల్లి జిల్లా
9848445134

ఖర్చు చేయకముందే బిల్లులా?

ఇది ఆర్థిక క్రమశిక్షణా? లేక తప్పుడు బిల్లులకు ప్రభుత్వమే ప్రోత్సాహమా?

పాఠశాల నిర్వహణ నిధుల చెల్లింపుల్లో కొత్త నిబంధనలతో ప్రధానోపాధ్యాయులకు కొత్త తలనొప్పులు
నిధుల వినియోగానికి ముందే బిల్లుల సమర్పణ ఏమిటి? వాస్తవ ఖర్చులకు ఆధారాలు లేకుండానే బిల్లులు ఎలా ఇస్తారు? పాఠశాల నిర్వహణను కష్టతరం చేస్తున్న విధానాన్ని తక్షణమే సవరించాలి -- తెలంగాణ టీచర్స్ యూనియన్ డిమాండ్.
ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి, నాణ్యమైన విద్య అందించాలి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగపరచాలి అని ప్రభుత్వం ఒకవైపు చెబుతుంటే, మరోవైపు అదే పాఠశాలల నిర్వహణ బాధ్యతలు మోస్తున్న ప్రధానోపాధ్యాయులను నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసం? పాఠశాలల నిర్వహణ కోసం కేటాయించిన నిధులను సకాలంలో, సులభంగా వినియోగించుకునే వెసులుబాటు కల్పించాల్సిన ప్రభుత్వం, అందుకు భిన్నంగా కొత్త నిబంధనలతో హెచ్‌ఎంలను ఆందోళనకు గురిచేస్తున్నది.
ప్రభుత్వం విడుదల చేసిన స్కూల్ గ్రాంట్లను వినియోగించుకోవడానికి ప్రస్తుతం అమలులోకి తెచ్చిన విధానం పాఠశాలల నిర్వహణకు తోడ్పడే విధంగా కాకుండా, ప్రధానోపాధ్యాయులకు అదనపు భారంగా, చివరకు వాస్తవానికి విరుద్ధమైన బిల్లులు సమర్పించాల్సిన పరిస్థితిగా మారుతున్నది. ఈ విధానాన్ని తెలంగాణ టీచర్స్ యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

అవసరమైనప్పుడు నిధులు లేవు.. విడుదలైనప్పు డు వినియోగించుకునే స్వేచ్ఛ లేదు!

పాఠశాల నిర్వహణ అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ. విద్యార్థులకు తాగునీరు అందించడం, విద్యుత్ బిల్లులు చెల్లించడం, తరగతి గదుల్లో చిన్నచిన్న మరమ్మతులు చేయించడం, బోధనోపకరణాలు కొనుగోలు చేయడం, పరీక్షల నిర్వహణ, జాతీయ పండుగలు, ఇతర విద్యా సంబంధిత కార్యక్రమాలకు అవసరమైన ఖర్చులు చేయడం ప్రధానోపాధ్యాయుల నిత్య బాధ్యతల్లో భాగం.
ఈ ఖర్చులన్నీ ముందుగా ప్రణాళిక వేసుకొని ఒకే రోజున చేయడం సాధ్యం కాదు. పాఠశాల అవసరాలు ఎప్పుడు తలెత్తుతాయో, ఏ వస్తువు ఎప్పుడు కొనుగోలు చేయాల్సి వస్తుందో, ఏ మరమ్మతు ఎప్పుడు చేయించాల్సి వస్తుందో ముందుగానే కచ్చితంగా నిర్ణయించడం సాధ్యం కాని విషయం. అందుకే పాఠశాల నిర్వహణ గ్రాంట్లను కేటాయిస్తారు. అవసరానికి అనుగుణంగా ఖర్చు చేసి, ఖర్చు చేసిన మొత్తానికి సంబంధించిన అసలైన బిల్లులు, వోచర్లు సమర్పించి, ఆర్థిక సంవత్సరం వివరలో ఆడిట్ చేయడం సహేతుకమైన విధానం.
కానీ ప్రస్తుతం అమలవుతున్న నిబంధనల ప్రకారం భవిష్యత్తులో, అంటే వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు చేయాల్సిన ఖర్చులకు సైతం ముందుగానే బిల్లులు సమర్పించాలని ఒత్తిడి చేయడం ఎంత వరకు సమంజసం? ఇంకా కొనుగోలు చేయని వస్తువులకు, చేయని పనులకు, భవిష్యత్తులో జరగబోయే ఖర్చులకు ప్రస్తుతం బిల్లులు ఎలా సమర్పించగలరు?
ఇది కేవలం పరిపాలనా సౌలభ్యానికి సంబంధించిన ప్రశ్న కాదు. ఇది ఆర్థిక పారదర్శకతకు, ప్రభుత్వ నిధుల జవాబుదారీతనానికి సంబంధించిన అత్యంత కీలకమైన ప్రశ్న.

తప్పుడు బిల్లులు సమర్పించాలనే పరిస్థితి ఎందుకు కల్పిస్తున్నారు?

ఒక వస్తువును కొనుగోలు చేసిన తర్వాతే దానికి సంబంధించిన బిల్లు వస్తుంది. ఒక పని పూర్తయిన తర్వాతే దానికి సంబంధించిన చెల్లింపు ఆధారం లభిస్తుంది. కానీ ఖర్చు చేయకముందే బిల్లులు సమర్పించాలని కోరడం వల్ల ప్రధానోపాధ్యాయులు ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుంది?
వాస్తవానికి వస్తువులు కొనుగోలు చేయకుండానే బిల్లులు తీసుకురావాలా? భవిష్యత్తులో జరగబోయే ఖర్చులకు ఇప్పుడే బిల్లులు సృష్టించాలా? లేక నిధులు వెనక్కి వెళ్లిపోతాయనే భయంతో వాస్తవానికి విరుద్ధమైన వివరాలను సమర్పించాలా?
ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఆర్థిక క్రమశిక్షణ పేరుతో అమలు చేసే విధానం ప్రభుత్వ ఖజానాలో పారదర్శకతను పెంచాలి కానీ, క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులను వాస్తవానికి విరుద్ధమైన లావాదేవీల వైపు నెట్టకూడదు.
ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలి. కానీ ఆ పారదర్శకత పేరుతో తప్పుడు బిల్లులకు అవకాశం కల్పించే విధానం ఉండకూడదు.

వ్యాపార ఖాతాలోకే చెల్లింపులు.. క్షేత్రస్థాయి వాస్తవాలు గుర్తించరా?

ప్రస్తుత విధానంలో మరో ప్రధాన సమస్య ఏమిటంటే, కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించిన బిల్లుల మొత్తాన్ని నేరుగా వ్యాపారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తామని చెప్పడం. విసదానికి ఈ విధానం పారదర్శకంగా అనిపించినప్పటికీ, క్షేత్రస్థాయిలో దీని అమలులో అనేక సమస్యలు ఎదురవుతాయి.
ప్రతి గ్రామంలోనూ, ప్రతి పాఠశాల పరిసర ప్రాంతంలోనూ అన్ని రకాల వస్తువులు విక్రయించే నమోదిత వ్యాపారులు అందుబాటులో ఉండరు. చిన్నచిన్న మరమ్మతుల కోసం స్థానికంగా పనిచేసే కార్మికులు, మెకానిక్‌లు, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు అందించే సేవలకు సంబంధించిన చెల్లింపులు ఎలా చేయాలి? చిన్నచిన్న అవసరాల కోసం స్థానికంగా వస్తువులు కొనుగోలు చేసిన వ్యక్తుల బ్యాంకు వివరాలు, ఇతర ఆర్థిక లావాదేవీల ప్రక్రియలను ఎలా పూర్తి చేయాలి?
ప్రతి చిన్న ఖర్చుకు కూడా ప్రత్యేకమైన చెల్లింపు ప్రక్రియను అనుసరించాల్సి వస్తే ప్రధానోపాధ్యాయుల సమయం అంతా బిల్లులు, బ్యాంకు వివరాలు, పోర్టల్ ప్రక్రియలు, అధికారుల చుట్టూ తిరగడానికే సరిపోతుంది. ఇక విద్యార్థుల విద్యా అవసరాలు, బోధన పర్యవేక్షణ, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టే సమయం ఎక్కడ ఉంటుంది?
పాఠశాల నిర్వహణ కోసం ప్రధానోపాధ్యాయులను నియమించారా? లేక బిల్లుల నిర్వహణ, చెల్లింపుల ప్రక్రియల కోసం నియమించారా? అనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతున్నది.

గతంలో ఉన్న విధానంలో తప్పేముంది?

గతంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్‌ ఉమ్మడి ఖాతాలో నిర్వహణ నిధులు జమ అయ్యేవి. పాఠశాల అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేసి, సంబంధిత బిల్లులు, వోచర్లు భద్రపరిచి, ఆర్థిక సంవత్సరం చివరలో ఆడిట్‌కు సమర్పించేవారు.
తర్వాత పిఎఫ్‌ఎంఎస్ విధానంలో కూడా బిల్లుల చెల్లింపులకు అవకాశం ఉండేది. ఆ విధానంలో ఎదురైన సమస్యలను గుర్తించి, అవసరమైన మార్పులు చేయాల్సింది పోయి, ప్రస్తుతం ఉన్న ఖాతా విధానాన్ని తొలగించి, ప్రతి బిల్లును అధికారుల ద్వారా వ్యాపారుల ఖాతాల్లోకే చెల్లించే ప్రక్రియను తప్పనిసరి చేయడం వల్ల సమస్యలు మరింత పెరుగుతున్నాయి.
ఒక విధానంలో లోపాలు ఉంటే వాటిని సరిదిద్దాలి. కానీ పాఠశాలల నిర్వహణను మరింత క్లిష్టతరం చేసే విధంగా మార్పులు చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి?
పాత విధానంలో ఆర్థిక పారదర్శకతను మరింత మెరుగుపరిచేలా అవసరమైన మార్పులు చేయవచ్చు. డిజిటల్ రికార్డులు నిర్వహించవచ్చు, ఆడిట్‌ను పటిష్టం చేయవచ్చు. కానీ పాఠశాల నిర్వహణ నిధులపై ప్రధానోపాధ్యాయులకు కనీస కార్యాచరణ స్వేచ్ఛ లేకుండా చేయడం మాత్రం సరైన విధానం కాదు.

నిధులు వెనక్కి వెళ్లిపోతాయనే భయం.. సొంత డబ్బులతో పాఠశాల నిర్వహణ!

స్కూల్ గ్రాంట్లు ఆలస్యంగా విడుదల కావడం, విడుదలైన తర్వాత వాటిని వినియోగించుకునేందుకు నిబంధనల పేరుతో జాప్యం జరగడం వల్ల ప్రధానోపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
పాఠశాలలో తాగునీటి సమస్య ఏర్పడితే నిధుల ప్రక్రియ పూర్తయ్యే వరకు విద్యార్థులను వేచి ఉండమని చెప్పలేరు. విద్యుత్ బిల్లు చెల్లించకపోతే పాఠశాల నిర్వహణకు ఇబ్బంది కలుగుతుంది. తరగతి గదిలో మరమ్మతు అవసరమైతే అది వెంటనే చేయించాల్సి ఉంటుంది.
ఇలాంటి సందర్భాల్లో పాఠశాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రధానోపాధ్యాయులు తమ సొంత డబ్బులను ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. తర్వాత ఆ ఖర్చులను తిరిగి పొందేందుకు బిల్లుల ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.
ఒకవైపు ప్రభుత్వం కేటాయించిన నిధులు ఉన్నా వాటిని వినియోగించుకోలేని పరిస్థితి, మరోవైపు నిధులు వెనక్కి వెళ్లిపోతాయనే ఆందోళన, ఇంకోవైపు సొంత జేబుల నుంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితి.. ఇవన్నీ కలిపి ప్రధానోపాధ్యాయులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి.
పాఠశాల నిర్వహణలో ఎదురయ్యే ప్రతి సమస్యకు ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాలనే ప్రభుత్వం, ఆ బాధ్యతను నిర్వర్తించేందుకు అవసరమైన ఆర్థిక స్వేచ్ఛను మాత్రం కల్పించకపోవడం ఎంతవరకు న్యాయం?
విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలంటే హెచ్‌ఎంలను బలహీనపరచకూడదు!
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం. ఒక పాఠశాలలో విద్యార్థుల హాజరు నుంచి బోధన ప్రమాణాల వరకు, మౌలిక సదుపాయాల నుంచి విద్యా కార్యక్రమాల అమలు వరకు ప్రతి అంశంలోనూ ప్రధానోపాధ్యాయులే కీలక బాధ్యతలు నిర్వహిస్తారు.
ఇప్పటికే అనేక పరిపాలనా బాధ్యతలు, ఆన్‌లైన్ నివేదికలు, వివిధ యాప్‌లలో సమాచార నమోదు, సమావేశాలు, పర్యవేక్షణ కార్యక్రమాలతో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తీవ్ర పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.
ఇలాంటి సమయంలో పాఠశాల నిర్వహణ నిధుల వినియోగాన్ని కూడా సంక్లిష్టమైన ఆర్థిక ప్రక్రియగా మార్చడం వల్ల విద్యా కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పాఠశాల అభివృద్ధి అంటే కేవలం భవనాలు నిర్మించడం, గోడలకు రంగులు వేయడం మాత్రమే కాదు. పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన నిధులను సకాలంలో, సులభంగా వినియోగించుకునే అవకాశం కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతే.
తెలంగాణ టీచర్స్ యూనియన్ డిమాండ్
తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ టీచర్స్ యూనియన్ ప్రభుత్వం ముందు కింది డిమాండ్లను ఉంచుతున్నది.
పాఠశాల నిర్వహణ గ్రాంట్ల వినియోగానికి సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న సంక్లిష్టమైన బిల్లుల చెల్లింపు విధానాన్ని తక్షణమే పునసమీక్షించాలి.
భవిష్యత్తులో చేయబోయే ఖర్చులకు ముందుగానే బిల్లులు సమర్పించాలనే నిబంధనను పూర్తిగా ఉపసంహరించుకోవాలి. వాస్తవంగా ఖర్చు చేసిన మొత్తానికే అనుగైన బిల్లులు సమర్పించే విధానాన్ని కొనసాగించాలి.
ప్రధానోపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్‌ల ఉమ్మడి ఖాతా ద్వారా నిధుల వినియోగానికి గతంలో ఉన్న విధానాన్ని పునరుద్ధరించాలి. లేదా పిఎఫ్‌ఎంఎస్ ద్వారా సరళమైన, పారదర్శకమైన చెల్లింపుల విధానాన్ని అమలు చేయాలి.
పాఠశాలల రోజువారీ అవసరాలకు అనుగుణంగా స్థానికంగా వస్తువులు కొనుగోలు చేసేందుకు, అవసరమైన చిన్నచిన్న మరమ్మతులు చేయించేందుకు ప్రధానోపాధ్యాయులకు తగిన ఆర్థిక వెసులుబాటు కల్పించాలి.
విడుదల చేసిన స్కూల్ గ్రాంట్లను నిర్దేశించిన గడువులోగా వినియోగించలేదనే కారణంతో వెనక్కి తీసుకునే విధానాన్ని పునఃపరిశీలించాలి. నిధుల వినియోగానికి తగిన సమయం, సృష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి.
ఇప్పటికే ప్రధానోపాధ్యాయులు తమ సొంత డబ్బులతో చేసిన పాఠశాల నిర్వహణ ఖర్చులకు సంబంధించిన అసలైన బిల్లుల ఆధారంగా రీయింబర్స్‌మెంట్ కల్పించాలి.
నిధుల వినియోగం, బిల్లుల సమర్పణ, ఆడిట్ ప్రక్రియలపై రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయాలి. అధికారుల స్థాయిలో భిన్నమైన అడేకాలు, అనవసరమైన ఒత్తిళ్లు లేకుండా చూడాలి.

ప్రభుత్వానికి ఒక సూటి ప్రశ్న!

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను వినియోగించుకునేందుకు ప్రధానోపాధ్యాయులు ఇన్ని ఇబ్బందులు పడాల్సి రావడం దేనికి సంకేతం? నిధులు కేటాయించడం మాత్రమే ప్రభుత్వ బాధ్యతా? వాటిని సక్రమంగా వినియోగించుకునే విధానాన్ని రూపొందించడం ప్రభుత్వ బాధ్యత కాదా?
ఖర్చు చేయని మొత్తానికి బిల్లులు ఎలా వస్తాయి? కొనుగోలు చేయని వస్తువులకు ఆధారాలు ఎలా సమర్పిస్తారు? వాస్తవానికి విరుద్ధమైన బిల్లులు సమర్పించకపోతే నిధులు వెనక్కి తీసుకుంటామనే పరిస్థితి ఎందుకు కల్పిస్తున్నారు?

ప్రభుత్వం ఒక విషయం స్పష్టంగా గుర్తించాలి.

ఆర్థిక పారదర్శకత అనేది అవసరమే. నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాల్సిందే. కానీ ఆ పేరుతో నిజాయితీగా పనిచేసే ప్రధానోపాధ్యాయులను అనుమానించే విధానం, ఇబ్బందులకు గురిచేసే నిబంధనలు, వాస్తవానికి విరుద్ధమైన బిల్లుల సమర్పణకు దారితీసే ప్రక్రియలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కావు.
ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ అనేది బిల్లుల నిర్వహణ కాదు. అది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన బాధ్యత. ప్రధానోపాధ్యాయులు బిల్లుల కోసం తిరిగే పరిస్థితి కాకుండా, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు కోసం పనిచేసే పరిస్థితిని ప్రభుత్వం కల్పించాలి.
ఈ నేపథ్యంలో పాఠశాల నిర్వహణ గ్రాంట్ల వినియోగ విషయంలో ప్రస్తుత విధానాన్ని తక్షణమే సవరించి, ప్రధానోపాధ్యాయులకు ఆర్థిక వెసులుబాటు, పరిపాలనా స్వేచ్ఛ కల్పించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.
ప్రధానోపాధ్యాయులను తప్పుడు బిల్లుల దిశగా నెట్టే విధానాలు వద్దు! పాఠశాలల నిర్వహణను సులభతరం చేసే విధానాలే ముద్దు!



పోలంపెల్లి ఆదర్శ్ రెడ్డి,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి టి యు)

గోవును పూజిస్తే సకల శుభాలు




హన్మకొండ జోర్దార్ ప్రతినిధి:శ్రీకృష్ణుడు గోకుల గ్రామంలోని సకల జీవరాశులను గోవర్ధనమనే బృహత్ పర్వతం కిందకు చేర్చి ఆశ్రయం కల్పించాడని హన్మకొండ జిల్లా గోపాల్ పూర్ వెంకటేశ్వర స్వామి ఆలయం పూజారి అనుమాల ప్రవీణ్ కుమార్ శర్మ దంపతులు అన్నారు. గోవర్ధన పూజ దినం సందర్భంగా ఆలయం లోని గోవులకు చిన్నారుల తో కలసి కుటుంబ సమేతంగా మేత వేసి పూజలు చేసారు .వారు మాట్లాడుతూ విష్ణు పురాణం ప్రకారం, ఒకసారి శ్రీకృష్ణుడు తన తల్లి యశోదను ఇంద్రుడిని పూజించవద్దని వెనుక కారణం ఏమిటని అడిగాడని ధూమ్రిని వర్ణానికి కారణం ఆయనే కాబట్టి ప్రజలు ఇంద్రుడిని పూజిస్తారని శల్లి యశోద వివరించిందని బాలకృష్ణుడు తన తల్లితో విభేదించి, గ్రామస్తులను ఇంద్రుడిని పూజించడం ఆపమని కోరాడు. గ్రామస్తులు జీవ నోపాధికి అవసరమైన సహన వనరులను అందించేది గోవర్ధన పర్వతమే కాబట్టి, ఆ పర్వతాన్ని పూజించమని వారిని అభ్యర్థించాడని కృష్ణుడి జ్ఞానం, అపారమైన శక్తి కారణంగా అందరూ ఆయనను గౌరవించేవారు కాబట్టి గ్రామస్తులందరూ ఆయనతో ఏకీభవించారని అప్పటి నుండి గోవర్ధన పూజ చేయడం ఆచారంగా వస్తుందని చెప్పారు గోమాత పూజ మంత్రం జపించారు ఓం సర్వదేవమయే దేవి లోకానాం శుభదాయిని। గోమాతः సర్వలోకానాం మాతా త్వం నమోస్తుతే అంటూ పఠించారు

గోవు పూజ వల్ల కలిగే ఫలితాలు వివరించారు కుటుంబంలో సుఖశాంతులు కలుగుతాయని, ఇంట్లో ఐశ్వర్యం, సౌభాగ్యం వృద్ధి చెందుతాయని .పాపాలు తొలగి పుణ్యం లభిస్తుందని భావిస్తారని కుటుంబ క్షేమం, ఆరోగ్యం కోసం గోమాతను ప్రార్థిస్తారని ప్రతి ఒక్కరు గోవును పూజించాలని అన్నారు.

ఇందిరమ్మ ఇంటికి రూ.6,475 కరెంట్ జరిమానా!

- గృహ విద్యుత్ మీటర్‌ను నాన్ డొమెస్టిక్ కేటగిరీకి మార్చిన అధికారులు
- పేదల ఇంట్లో ఏసీలాకి వెలుగులు నింపాల్సిన ప్రభుత్వమే.. వేల రూపాయల భారాన్ని మోపుతోందా?
- కలెక్టరేట్‌కు ఫిర్యాదు.. విచారణకు ఆదేశాలు జారీ చేయాలని బాధితురాలి విజ్ఞప్తి



(కరీంనగర్,జోర్దార్ ప్రతినిధి)పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని మంత్రులు, కాంగ్రెస్ నాయకులు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్న తరుణంలో.. క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల వ్యవహారశైలి ప్రభుత్వ లక్ష్యానికే విరుద్ధంగా ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కరీంనగర్ నగరంలోని 58వ డివిజన్ బోయవాడకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు నూనె సుజాతకు విద్యుత్ శాఖ అధికారులు ఏకంగా రూ.6,475 జరిమానా విధించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

గృహ మీటర్ కేటగిరీ మార్పు.. వేల రూపాయల భారం!

బోయవాడకు చెందిన నూనె సుజాత (ఇంటి నంబర్ 2-2-10) విద్యుత్ కనెక్షన్‌ను గృహ వినియోగ కేటగిరీ నుంచి నాన్ డొమెస్టిక్ కేటగిరీకి మార్చినట్లు బాధితురాలి తరఫున చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేవలం 27 యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైన మీటర్‌కు సంబంధించి రూ.6,475 జరిమానా విధించడంతో పాటు ఇతర ఛార్జీలు కలిపి మొత్తం బకాయి రూ.6,801కు చేరినట్లు విద్యుత్ బిల్లు వివరాలు సూచిస్తున్నాయి. అసలు గృహ వినియోగ కనెక్షన్‌ను ఏ ప్రాతిపదికన వాణిజ్యేతర కేటగిరీకి మార్చారు? ఏ నిబంధనల ప్రకారం ఇంతటి జరిమానా విధించారు? క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన జరిపారా? బాధితురాలికి ముందస్తు సమాచారం ఇచ్చారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ఫిర్యాదు చేసినా పరిష్కారం శూన్యం!

ఈ సమస్యపై బాధితురాలి తరఫున బీఆర్ఎస్ నాయకుడు, 58వ డివిజన్ బోయవాడ నగర సేవకుడు, అడ్వకేట్ సోహన్‌సింగ్ విద్యుత్ శాఖ ఎస్ఈని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. దీనిపై విచారణ జరిపి నివేదిక అందించాలని కలెక్టర్ సంబంధిత విద్యుత్ శాఖ ఎస్ఈకి లేఖ రాసినట్లు ఆయన పేర్కొన్నారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథమీ ఏమైంది?

అర్హులైన పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుంటే, మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వేల రూపాయల విద్యుత్ బిల్లులు, జరిమానాలతో ఇబ్బందులు ఎదుర్కోవడం విరుద్ధ పరిస్థితులకు అద్దం పడుతోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అసలు ప్రయోజనాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందుతున్నాయా? లేక అధికారుల నిర్లక్ష్యాలతో పేదలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

గతంలోనూ బోయవాడలో వివాదం!

ఇదే బోయవాడ ప్రాంతంలో గతంలో ఓ దోపీ కుటుంబానికి చెందిన ఇంటిని నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ అధికారులు ముందస్తు నోటీసు ఇవ్వకుండానే కూల్చివేశారని సోహన్‌సింగ్ ఆరోపించారు. తాజాగా మరో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలు విద్యుత్ శాఖ చర్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో స్థానికంగా అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కలెక్టర్ స్పందించాలి.. జరిమానా రద్దు చేయాలి!

నూనె సుజాతకు విధించిన రూ.6,475 జరిమానాపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే సమీక్షించాలని, మీటర్ కేటగిరీ మార్పునకు గల కారణాలను బహిర్గతం చేయాలని బాధితురాలి తరఫున ఫిర్యాదు చేసిన సోహన్‌సింగ్ కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చర్యలు తీసుకున్నట్లు విచారణలో తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అక్రమంగా విధించిన తేలిన జరిమానాను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

గోల్ పెట్టుకున్నాడు గోల్డ్ మెడల్ పట్టాడు

- ప్రతిభకు పట్టాభిషేకం...
- ఎంటెక్ లో బిజేతగా రవితేజ
- సెంగారేడి గని కార్మికుడి కుమారుడి గోల్డ్ మెడల్



(గోదావరిఖని జోర్దార్ ప్రతినిధి)చిన్నప్పటి నుంచి సైంటిస్ట్ కావాలనే కల..లక్ష్యం ఎందరికో ఉంటుంది. గమ్యం దూరమని తెలుసు.. ప్రయాణం భారమనీ తెలుసు.. కానీ, ఈ ప్రయాణంలో ఒత్తిడితో అడుగడుగూ పేచీ ఉంటుంది.. సజ్జెక్టుపై పట్టు సాధించినా... ఒత్తిడితో అంత దూరమెందుకులే అనుకునే వాళ్లే ఎక్కువ మంది ఉంటారు. కానీ, గోదావరిఖనికి చెందిన సింగారేణి కార్మికుడి కొడుకు ఇంజపురి రవితేజ అలా కాదు.. తన ప్రతిభతో అసాధారణ విజయం సాధించి కోళ్ళెల్లు యువతకు ఆదర్శంగా నిలిచాడు. రవితేజ చిన్నప్పటి నుంచి తన ప్రతిభను నమ్ముకున్నాడు. సిలబస్ మీద ధ్యాస, జీవితం మీద ప్రేమ, అన్నింటికి మించి తల్లిదండ్రులు పడుతున్న కష్టానికి మరి చిలిపోని బాధ్యతను ఇవ్వాలనుకున్నాడు. ఇక అంతే వెనక్కి తిరిగి చూడలేదు. ఎంతో కష్టమనుకున్న ఉన్నత ఇంజనీరింగ్ విద్యపైనే గురి పెట్టాడు. కష్టపడి పనిచేస్తే ఫలితాలతనను జయించాడు. ఎంటెక్ సీఎస్ఈలలో బిజేతగా నిలిచాడు. గోల్డ్ మెడల్ సాధించి తల్లిదండ్రులకు గొప్ప బహుమతిని అందించాడు. ఆత్మవిశ్వాసం, పట్టుదలను నమ్ముకుని ఇష్టపడి చదివితే విజయం మన గుమ్మం వెతుక్కుంటూ వస్తుందని నిరూపించాడు. గోదావరిఖని గాంధీనగర్ లో నివాసముండే సింగరేణి కార్మికుడు ఇంజపురి నర్సయ్య, విజయలక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ ముగ్గురూ చదువులో చిచ్చు రేపుతుంటారే. క్రమశిక్షణతో పెరిగిన వీరిలో పెద్ద కుమారుడు రవితేజ ఇక్కడే సెయింట్ పాల్ స్కూల్లో పదో తరగతి చదివాడు. చిన్నప్పటి నుంచి పుస్తకాలు చదవడం, ఏదో సాధించాలన్న తపనతో ఉండటం చూసిన తల్లిదండ్రులు ఇంటర్ విద్య కోసం కరీంనగర్ ఎస్ఆర్ కాలేజీలో చేర్పించారు. ఆ తర్వాత బీటెక్ కరీంనగర్ వాగేశ్వరు కళాశాలలో పూర్తి చేసి హైదరాబాద్లోని ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా ఉద్యోగం సంపాదించాడు. కానీ, రవితేజకు ఎక్కడో వెలితి ఉన్నట్లుగా గుర్తించాడు. తన గోల్ ఒక్కటే... ఎంటెక్ లో గోల్డ్ మెడల్ సాధించాలనుకున్నాడే. ఇక అంతే మళ్లీ వాగేశ్వరి కాలేజీలో ఎంటెక్ సీఎస్ఈలో చేరాడు. చివరకు లక్ష్యం సాధించి గోల్డ్ మెడల్ ను ముద్దాడాడు. కళాశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలో యూనివర్సిటీ ప్రముఖుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న రవితేజ తన తల్లిదండ్రులకు బహుమానంగా అందించాడు. మనకంటూ ఒక లక్ష్యం ఉంటే విజయం వెతుక్కుంటూ వస్తుందని నిరూపించిన రవితేజను తల్లిదండ్రులతోపాటు బంధు మిత్రులు, స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

40 ప్రాజెక్టులు,రూ.కోట్ల సబ్సిడీ,అక్రమాల ఆరోపణలు!

- గొర్రెలు లేవు.. కోళ్లు లేవు.. షెడ్లు లేకుండానే బిల్లులా?
- ఎన్ఎల్ఎం పథకంలో నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు
- బ్యాంకు,పశుసంవర్ధక శాఖ అధికారుల పాత్రపైన విచారణకు డిమాండ్



(కరీంనగర్,జోర్దార్ ప్రతినిధి)కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో అమలు చేస్తున్న నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకం కరీంనగర్ జిల్లాలో అక్రమాలకు వేదికగా మారిందనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. సుమారు 40 ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయల ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణాలు మంజూరైన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అసలు ప్రాజెక్టులు అమలయ్యాయా? నిధులు నిర్దేశిత ప్రయోజనాలకే వినియోగించారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

రూ.కోటి ప్రాజెక్టు. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏంటి?

ఏఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బందారి శేఖర్ ఆరోపణల ప్రకారం.. జిల్లాలో సుమారు 40 మంది లబ్ధిదారులకు గొర్రెలు, కోళ్ల పెంపకం ప్రాజెక్టుల కింద ఒక్కో ప్రాజెక్టుకు సుమారు రూ. కోటి వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించినట్లు తెలిస్తోంది. ఇందులో రూ.50 లక్షల ప్రభుత్వ సబ్సిడీ, రూ.40 లక్షల బ్యాంకు రుణం, రూ.10 లక్షల లబ్ధిదారుడి వాటా ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే ప్రాజెక్టు నిబేధకల్లో చూపిన విధంగా షెడ్ల నిర్మాణాలు చేపట్టకపోవడం, పాత షెడ్లనే కొత్త నిర్మాణాలుగా చూపించడం, గొర్రెలు, మేకలు, కోళ్లు లేకున్నా ఉన్నట్లు రికార్డులు సృష్టించారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. సుమారు 98 శాతం ప్రాజెక్టులు నిబంధనలకు అనుగుణంగా అమలు కాలేదని ఆరోపించారు.

అధికారుల పాత్రపైనా అనుమానాలు!

ప్రాజెక్టుల పరిశీలన, ధ్రువీకరణ, సబ్సిడీ విడుదలలో పశుసంవర్ధక శాఖ అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బందారి శేఖర్ పేర్కొన్నారు. తప్పుడు ఫొటోలు, బిల్లులు, తనిఖీ నివేదికల ఆధారంగా నిధులు విడుదల య్యాయా? అనే కోణంలో విచారణ జరపాలని కోరారు. ఈ వ్యవహారంలో బ్యాంకు అధికారుల పాత్రను కూడా నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. రుణాల మంజూరు, క్షేత్రస్థాయి పరిశీలన, బిల్లుల ధ్రువీకరణ ప్రక్రియలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

ఆరు బ్యాంకుల లావాదేవీలపై విచారణ కోరుతూ..

ఈ పథకం కింద రుణాలు మంజూరు చేసిన ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, కేడీసీసీ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ తదితర బ్యాంకుల రికార్డులను పరిశీలించాలని కోరారు. ప్రతి ప్రాజెక్టును ప్రత్యక్షంగా తనిఖీ చేసి, మంజూరైన రుణాలు, విడుదలైన సబ్సిడీ, నిర్మాణాలు, పశుసంపద వివరాలను క్షేత్రస్థాయిలో సరిపోల్చాలని విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు

ఎన్ఎల్ఎం పథకంలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ సంబంధిత 9న ఏఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బందారి శేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు బద్రినేత కలిసి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమ వద్ద ప్రాజెక్టు నివేదికలు, షెడ్ల నిర్మాణాల వివరాలు, ఇతర సంబంధిత పత్రాలు, ఆధారాలు ఉన్నాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన స్వతంత్ర విచారణ బృందాన్ని నియమించి ప్రతి ప్రాజెక్టును పరిశీలించాలని కోరారు.

అక్రమాలు తేలితే నిధుల రికవరీ చేయాలి

ప్రాజెక్టుల వారీగా ప్రత్యేక ఆర్థిక ఆడిట్ నిర్వహించాలని, ప్రభుత్వ సబ్సిడీ నిధుల వినియోగంపై పూర్తిస్థాయి పరిశీలన చేపట్టాలని ఏఐఎఫ్‌బి డిమాండ్ చేసింది.

ఆరోపణలు విచారణలో నిజమని తేలితే సంబంధిత నిధులను రికవరీ చేయడంతోపాటు బాధ్యులైన లబ్ధిదారులు, అధికారులు, ఇతర వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేసింది.

రాజకీయ, అధికారిక ఒత్తిళ్లకు తావులేకుండా

విద్యుత్ సామర్థ్యం పెంపునకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు!

- వావిలాల,బజార్‌ది షర్‌ప్ సబ్‌స్టేషన్లలో అదనంగా 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు
- ఓవర్‌లోడ్ సమస్యలకు చెక్.. గ్రామాలకు మెరుగైన విద్యుత్ సరఫరా
- ప్రారంభంచిన టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ విజయేందర్ రెడ్డి

(జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి)పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కరీంనగర్ ఆపరేషన్ సర్కిల్ పరిధిలోని జమ్మికుంట ఆపరేషన్ సబ్‌డివిజన్‌కు చెందిన వావిలాల, బిజిగిరి షరీఫ్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల్లో అదనంగా 5 ఎంవీఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. సోమవారం ఈ (ట్రాన్స్‌ఫార్మర్లను కరీంనగర్ ఎస్ఈ (ఆపరేషన్) ఎ. విజయేందర్ రెడ్డి విజయవంతంగా ఛార్జింగ్ చేసి విద్యుత్ సరఫరాకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా ఎస్ఈ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో సబ్‌స్టేషన్ల విద్యుత్ సరఫరా సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ప్రస్తుతికే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ భారం తగ్గడంతో పాటు, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందన్నారు. ఓవర్‌లోడ్ సమస్యలను నివారించి పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన, నమ్మకమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే ఈ ఏర్పాట్ల దోహదపడతాయని పేర్కొన్నారు.

అభివృద్ధికి నిరంతర చర్యలు

వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా టీజీఎన్‌పీడీసీఎల్ విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పంపిణీ వ్యవస్థ ఆధునీకరణకు నిరంతరం కృషి చేస్తోందని ఎస్ఈ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ డీఈ (ఆపరేషన్) ఎస్. లక్ష్మారెడ్డి, డీఈ (కన్‌స్ట్రక్షన్) చంద్రమౌళి, జమ్మికుంట ఏడీఈ ది. రాజేందర్, తనుగుల ఏఈతో పాటు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తగ్గనున్న ఓవర్‌లోడ్ సమస్యలు

రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతుళ్ల మృతి

- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ దిగ్భ్రాంతి



హుస్నాబాద్,జోర్దార్ ప్రతినిధి:సిద్దిపేట--హుస్నాబాద్ ప్రధాన రహదారిపై పందిళ్ల శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతుళ్లు మృతి చెందడంపై హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.


కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్‌కు చెందిన పైదిపల్లి శ్రీకాంత్ (33), ఆయన కుమార్తె మహాన్వి (9) మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీకాంత్ భార్య స్వాతికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులను కోరారు. తల్లి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

ఇల్లరిండుకుంటలో వివాహిత అనుమానాస్పద మృతి



(ఇల్లంతకుంట జోర్దార్ ప్రతినిధి)కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బోయిని లింగయ్య కుమార్తె కావ్యకు సిరిసేడు గ్రామానికి చెందిన రాజశేఖర్‌తో సుమారు ఎనిమిదేళ్ల క్రితం ప్రేమ వివాహం జరిగింది. ఈ దంపతులకు రిహాన్ష్ మూగి అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.పోలీసులకు అందిన ఫిర్యాదు వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో కావ్య రక్తం కక్కి, కళ్లు తిరిగి కిందపడిపోయిందని, ఆ సుపథికి తీసుకెళ్లగానే అమె భర్త కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. దీంతో కుటుంబ సభ్యులు అమెను అసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.తన కుమార్తె మృతిపై అనుమానాలు ఉన్నాయని తండ్రి బోయిని లింగయ్య ఇల్లంతకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కావ్య మృతికి గల అసలు కారణాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల మెరుపు దాడులు
నాలుగు టిప్పర్లు సీజ్



మూగమూరు : మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనాలపై తెల్లవారుజామున పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి నాలుగు టిప్పర్లను పట్టుకున్నారు. ఎస్సై కే మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు వడ్డాట్ గ్రామ శివారులో రెండు టిప్పర్లు, వడ్డాట్ నుంచి చందూర్ వెళ్లే మార్గంలో మరో రెండు టిప్పర్లను పోలీసులు గుర్తించారు. వాహనాల్లో ఇసుక తరలిస్తున్న వ్యక్తులకు అందుకు సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు లేక పోవడంతో నాలుగు వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఈ ఘటనపై సంబంధిత వాహనదారులపై కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

మండలంలో అక్రమ ఇసుక దందాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడేలా నిరంతర నిఘా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు

RNI NO:TGTEL/25/A5224

దక్షిణాఫ్రికా పర్యటనకు భారత మహిళల జట్టు ప్రకటన



మూడు ఫార్మాట్లకు సారథిగా స్మృతి మంధాన.. జట్టులో జెమీమా రోడ్రిగ్స్‌కు చోటు

న్యూఢిల్లీ, నవంబర్ 9:దక్షిణాఫ్రికా పర్యటనలో తలపడనున్న భారత మహిళల క్రికెట్ జట్టును బీసీసీఐ ప్రకటించింది. డిసెంబర్‌లో జరగనున్న ఈ పర్యటనలో టెస్టు, వన్డే, టీ20 మూడు ఫార్మాట్లకు స్మృతి మంధాన కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ఈ పర్యటనలో భారత జట్టు ఒక టెస్టు, మూడు వన్డేలు, మూడు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడనుంది.గతంలో టెస్టు క్రికెట్‌లో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టని స్మృతి మంధానకు ఈ పర్యటనతో ఆ అవకాశం లభించింది. టెస్టు, వన్డే జట్లకు దీప్తి శర్మ వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. టీ20 జట్టుకు షఫాలీ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది.మోకాలి గాయం నుంచి కోలుకుని తిరిగి క్రికెట్‌లోకి వచ్చిన జెమీమా రోడ్రిగ్స్‌కు మూడు ఫార్మాట్ల జట్లలోనూ చోటు దక్కింది. గాయంతో కొంతకాలంగా జట్టుకు దూరమైన అమన్‌జోత్ కౌర్ టీ20 జట్టులోకి తిరిగి వచ్చింది. హర్మన్‌ప్రీత్ కౌర్, షఫాలీ వర్మ, రిచా ఘోష్, యాస్తికా భాటియా, హర్లీన్ డియోల్ తదితరులకు కూడా అవకాశం కల్పించారు.టెస్టు జట్టు: స్మృతి మంధాన (కెప్టెన్), షఫాలీ వర్మ, ప్రతీకా రావల్, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, రిచా ఘోష్, యాస్తికా భాటియా, దీప్తి శర్మ, శ్రీ చరణి, స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్, నందిని శర్మ, జింతిమణి కలిత, సయాలి సత్ఘరే.వన్డే జట్టు: స్మృతి మంధాన (కెప్టెన్), షఫాలీ వర్మ, ప్రతీకా రావల్, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, రిచా ఘోష్, యాస్తికా భాటియా, దీప్తి శర్మ, శ్రీ చరణి, వైష్ణవి శర్మ, క్రాంతి గౌడ్, నందిని శర్మ, జింతిమణి కలిత, సయాలి సత్ఘరే.టీ20 జట్టు: స్మృతి మంధాన (కెప్టెన్), షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్, నికీ ప్రసాద్, రిచా ఘోష్, జి. కమలిని, అనుష్క శర్మ, దీప్తి శర్మ, శ్రీ చరణి, ప్రేమ రావత్, అమన్‌జోత్ కౌర్, క్రాంతి గౌడ్, నందిని శర్మ, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి, సయాలి సత్ఘరే.పర్యటన షెడ్యూల్: డిసెంబర్ 9న గ్కెబెర్హాలో ఏకైక టెస్టు మ్యాచ్‌తో పర్యటన ప్రారంభమవుతుంది. డిసెంబర్ 16న పార్ల్‌లో తొలి వన్డే, 19న కేప్‌టౌన్‌లో రెండో వన్డే, 22న బ్లోమ్‌ఫోంటెయిన్‌లో మూడో వన్డే జరుగుతాయి. డిసెంబర్ 26న బెనోనిలో తొలి టీ20, 29, 30 తేదీల్లో పొట్చెఫ్‌స్ట్రూమ్‌లో చివరి రెండు టీ20 మ్యాచ్‌లు నిర్వహిస్తారు.మూడు ఫార్మాట్లలోనూ సత్తా చాటేందుకు భారత మహిళల జట్టు సిద్ధమవుతోంది. ఈ పర్యటనలో స్మృతి మంధాన నాయకత్వం, జెమీమా పునరాగమ నం, యువ క్రీడాకారిణుల ప్రదర్శనపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

ముంబైకి అర్ష్‌దీప్.. పంజాబ్‌కు హార్దిక్!



ఐపీఎల్‌లో సంచలన ఆటగాళ్ల మార్పిడి.. ముంబైకి లాభమంటున్న అభినవ్ ముకుంద్

న్యూఢిల్లీ, నవంబర్ 9:ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ మధ్య కీలక ఆటగాళ్ల మార్పిడి చర్చనీయాంశంగా మారింది. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పంజాబ్ కింగ్స్‌కు వెళ్లనుండగా, భారత ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ముంబై ఇండియన్స్‌కు మారనున్నాడు. ఈ ఒప్పందంపై రెండు ఫ్రాంచైజీలు అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. అయితే బీసీసీఐ అధికారిక ఆమోదం, ఇతర ప్రక్రియలు పూర్తయిన తర్వాతే ఈ మార్పిడి ఖరారు కానుంది.**ముంబైకే ఎక్కువ ప్రయోజనం!**మాజీ భారత క్రికెటర్ అభినవ్ ముకుంద్ ఈ ఆటగాళ్ల మార్పిడిపై స్పందిస్తూ ముంబై ఇండియన్స్‌కే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డాడు. పంజాబ్ జట్టు అర్ష్‌దీప్, శ్రేయస్ అయ్యర్, యుజ్వేంద్ర చాహల్ వంటి కీలక ఆటగాళ్లపై పెట్టుబడి పెట్టిందని గుర్తుచేశాడు. ఇప్పుడు అర్ష్‌దీప్‌ను వదులుకుని హార్దిక్‌ను తీసుకోవడం జట్టు కూర్పుపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నాడు.**శ్రేయస్ నాయకత్వంలో హార్దిక్ ఎలా?**పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ కొనసాగనున్న నేపథ్యంలో అయన నాయకత్వంలో హార్దిక్ ఎలా ఆడతాడన్నది ఆసక్తికరంగా మారిందని ముకుంద్ ప్రశ్నించాడు. హార్దిక్ జట్టులో ఆల్‌రౌండర్‌గా మాత్రమే కొనసాగుతాడా? జట్టు సమతుల్యత ఎలా ఉంటుంది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉందన్నాడు. హార్దిక్ రాకతో పంజాబ్ జట్టులో ఇప్పటికే ఉన్న మార్కస్ స్టోయినిస్ భవిష్యత్తుపైనా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నాడు.**అర్ష్‌దీప్‌తో బుమ్రాకు జోడీ**అర్ష్‌దీప్ ముంబై ఇండియన్స్‌లో చేరితే జస్ప్రీత్ బుమ్రాతో కలిసి బలమైన పేస్ దళాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. పవర్‌ప్లేలో వికెట్లు తీయడంతో పాటు చివరి ఓవర్లలోనూ బౌలింగ్ చేయగల సామర్థ్యం అర్ష్‌దీప్‌కు ఉంది. మరోవైపు అర్ష్‌దీప్‌ను వదులుకోవడం పంజాబ్ బౌలింగ్ విభాగాన్ని బలహీనపరచవచ్చని మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా అభిప్రాయపడ్డాడు.ఈ మార్పిడి జరిగితే పంజాబ్ జట్టులో యువ ఆల్‌రౌండర్ సూర్యాంశ్ షెడ్గేకు అవకాశాలు తగ్గుతాయా అన్న సందేహాన్ని కూడా అభినవ్ ముకుంద్ వ్యక్తం చేశాడు. మొత్తానికి ఐపీఎల్ వేలానికి ముందు ఈ ఆటగాళ్ల మార్పిడి రెండు జట్ల కూర్పులో ఎలాంటి మార్పులు తీసుకొస్తుందోనని క్రికెట్ అభిమానులు ఆసక్తిగా

డెయిరీ ఆస్తుల గుట్టు విప్పాలి.. బాధ్యులను శిక్షించాలి!

- పేరు మార్పు వెనుక ఆస్తుల బదిలీ వ్యవహారంపై అనుమానాలు
- ప్రభుత్వ భూములు, భవనాలపై సమగ్ర విచారణకు డిమాండ్
- సీబీఐ, ఏసీబీ, విజిలెన్స్‌తో విచారణ జరిపించాలని విజ్ఞప్తి
- రైతుల కష్టార్జిత ఆస్తుల పరిరక్షణపై ప్రశ్నలు



కరీంనగర్, జోర్దార్ ప్రతినిధి:

వేలాది మంది పాడి రైతుల చెమట చుక్కలతో అభివృద్ధి చెందిన విజయ డెయిరీ ఆస్తుల వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అధ్వర్యంలో ప్రారంభమైన విజయ డెయిరీ కాలక్రమంలో కరీంనగర్ డెయిరీగా ఎలా రూపాంతరం చెందింది? సంస్థకు చెందిన భూములు, భవనాలు, యంత్రాలు, ఇతర విలువైన ఆస్తుల యాజమాన్య హక్కులు ఎవరి చేతుల్లోకి వెళ్లాయి? పేరు మార్పు వెనుక జరిగిన ఆర్థిక లావాదేవీలేమిటి? అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. ఐదు దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన డెయిరీ ఆస్తుల వ్యవహారంలో భారీ అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ వినిపిస్తున్నాయి. రైతుల కష్టార్జితంతో ఏర్పడిన ఆస్తులను దుర్వినియోగం చేసినట్లు తేలితే బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.

విజయ డెయిరీ నుంచి కరీంనగర్ డెయిరీగా..!

1971 అక్టోబర్ 16న అప్పటి ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు, వ్యవసాయ శాఖ మంత్రి జె. చొక్కారావు కృషితో రోజుకు 12 వేల లీటర్ల పాల సేకరణ సామర్థ్యంతో ప్రభుత్వ అధ్వర్యంలో కరీంనగర్ డెయిరీ ప్రారంభమైంది. తొలినాళ్లలో విజయ బ్రాండ్ పేరుతో పాల ఉత్పత్తులను విక్రయించిన ఈ సంస్థ కాలక్రమంలో సహకార వ్యవస్థలో కొనసాగింది. అనంతరం 2012 జూన్ 1న కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌గా రూపాంతరం చెందింది. విజయ బ్రాండ్ స్థానంలో నంది చిహ్నంతో పాల ఉత్పత్తులు మార్కెట్‌లోకి వచ్చాయి. అయితే సంస్థ చట్టపరమైన స్వరూపం మారిన సమయంలో అప్పటివరకు ఉన్న ఆస్తుల యాజమాన్యం, వాటి బదిలీకి అనుస రించిన విధానాలు, ప్రభుత్వ అనుమతులపై పూర్తి వివరాలు బహిర్గతం చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

పేరు మారింది.. ఆస్తుల లెక్కలేవీ?

ప్రభుత్వ అధ్వర్యంలో ప్రారంభమైన డెయిరీకి కేటాయించిన భూములు, నిర్మించిన భవనాలు, ఏర్పాటు చేసిన యంత్రాలు, ఇతర స్థిరచరాస్తుల వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. సంస్థ రూపాంతరం సమయంలో ఆస్తుల విలువను ఏ ప్రాతిపదికన నిర్ధారించారు? వాటిని కొత్త సంస్థకు బదిలీ చేసేందుకు ఏయే అను మతులు తీసుకున్నారు? ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులు ఏ విధంగా నిర్ణయించారు? రైతుల వాటాలు, పెట్టుబడులకు ఎలాంటి రక్షణ కల్పించారు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ఆస్తుల బదిలీ ప్రక్రి యలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయా లేదా అన్నది నిష్పక్షపాత విచారణతో తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు.

డెయిరీ ఆస్తులపై బదా నేతల పెత్తనమా?

వేలాది మంది పాడి రైతుల శ్రమతో అభివృద్ధి చెందిన సంస్థ నిర్వహణలో రాజకీయ నాయకుల జోక్యం, ఆస్తులపై ఆధిపత్యం వంటి అంశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డెయిరీ నిర్వహణ, పాల కొనుగోలు ధరలు, రైతులకు అందాల్సిన ప్రయోజనాల విషయంలో గతంలోనూ వివాదాలు తలెత్తినట్లు ఏఐఎఫ్‌బీ నేతలు ప్రస్తావిస్తున్నారు. 2014లో అప్పటి కరీంనగర్ ఎంపీ పొన్నం ప్రభాకర్ డెయిరీ నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తిన విషయాన్ని గుర్తుచేస్తున్నారు. సంస్థ రూపాంతరం సమయంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారు? వాటి వ్యాపా ఎవరైనా అక్రమంగా లబ్ధి పొందారా? అనే అంశాలను విచారణ వ్యాపా తేల్చాలని కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవమెంత ఉందో నిర్ధారించి ప్రజల ముందుంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంటున్నారు.

సీబీఐ, ఏసీబీ, విజిలెన్స్‌తో విచారణ జరపాలి

విజయ డెయిరీ ప్రారంభమైన నాటి నుంచి ప్రస్తుతం కరీంనగర్ డెయిరీగా కొనసాగుతున్న వరకు జరిగిన ఆర్థిక లావాదేవీలు, ఆస్తుల బదిలీలు, ప్రభుత్వ భూముల కేటాయింపులు, భవనాల నిర్మాణం, యంత్రాల కొనుగోళ్లు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా సంస్థ చట్టపరమైన స్వరూపం మారిన సమయంలో తీసుకున్న నిర్ణయాలు, ఆస్తుల విలువ నిర్ధారణ, వాటి బదిలీకి సంబంధించిన పత్రాలను పరిశీలించాలని కోరుతున్నారు. అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టి సీబీఐ, ఏసీబీ, విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలని, అక్రమాలు నిర్ధారణ అయితే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతుల కష్టార్జిత ఆస్తులకు రక్షణ ఏది?

దశాబ్దాలుగా పాడి రైతులు సరఫరా చేసిన పాలతో అభివృద్ధి చెందిన డెయిరీ ఆస్తులు కొద్దిమంది ప్రయోజనాలకు ఉపయోగపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని డిమాండ్ చేస్తున్నారు. సంస్థ ఆస్తులపై రైతులకు ఉన్న చట్టబద్ధమైన హక్కులు, వాటాలు, లాభాల పంపిణీ, నిర్వహణలో పారదర్శకత వంటి అంశాలను పరిశీలించాలని కోరుతున్నారు. ప్రభుత్వానికి చెందిన ఆస్తుల నిబంధనలకు విరుద్ధంగా బదిలీ అయినట్లు తేలితే వాటిని చట్టప్రకారం తిరిగి స్వాధీనం చేసుకునే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలగకుండా సంస్థ కార్యకలాపాలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వం మౌనం వీడాలి.. వాస్తవాలు బయటపెట్టాలి

విజయ డెయిరీ నుంచి కరీంనగర్ డెయిరీగా మారిన పరిణామాలపై ప్రభుత్వం పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సంస్థ ప్రారంభం నుంచి ఇప్పటివరకు జరిగిన ఆస్తుల కొనుగోళ్లు, బదిలీలు, పెట్టుబడులు, ప్రభుత్వ సహాయం, రైతుల వాటాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నారు. ఆరోపణలను రాజకీయ వివాదాలకే పరిమితం చేయకుండా నిష్పక్షపాత విచారణ ద్వారా వాస్తవాలను వెలికితీయాలని, ఆస్తుల దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులను శిక్షించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

స్వామివారి రథం లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. లక్షలాదిగా వచ్చిన భక్తులతో పూరీ గ్రాండ్ రోడ్డు పూర్తిగా నిండిపోయింది.

బాల్ ట్యాంపరింగ్ వివాదంలో కొత్త మలుపు!

- ఉస్మాన్ ఖవాజాకు డేవిడ్ వార్నర్ మద్దతు.. ఎనిమిదేళ్ల తర్వాత బయటపడుతున్న సంచలన విషయాలు



సిడ్నీ, నవంబర్ 9:ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసిన బాల్ ట్యాంపరింగ్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. 2018లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో పోటువేసుకున్న శాండ్‌పేపర్ వివాదంపై మాజీ ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా చేసిన వ్యాఖ్యలకు మరో మాజీ ఆటగాడు డేవిడ్ వార్నర్ మద్దతు ప్రకటించాడు. ఖవాజా వెల్లడించిన విషయాలు నూటికి నూరు శాతం నిజమని స్పష్టం చేశాడు. ఈ ఘటనపై క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వహించిన విచారణ హాడావుడిగా, లోపభూయిష్టంగా జరిగిందని విమర్శించాడు.**అసలు ఏం జరిగింది?**2018లో దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ వేదికగా జరిగిన మూడో టెస్టులో ఆస్ట్రేలియా ఆటగాడు కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ శాండ్‌పేపర్‌తో బంతి స్వరూపాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తూ కెమెరాలకు చిక్కాడు. ఈ ఘటన అప్పట్లో ప్రపంచ క్రికెట్‌లో తీవ్ర సంచలనం సృష్టించింది. విచారణ అనంతరం డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, కామెరాన్ బాన్‌క్రాఫ్టులపై క్రికెట్ ఆస్ట్రేలియా కఠిన చర్యలు తీసుకుంది. వార్నర్, స్మిత్‌లకు ఏడాది పాటు నిషేధం విధించగా, బాన్‌క్రాఫ్ట్‌పై తొమ్మిది నెలల నిషేధం విధించారు. వార్నర్‌పై నాయకత్వ బాధ్యతలు చేపట్టకుండా శాశ్వత నిషేధం కూడా విధించారు. అనంతరం 2024లో ఆయనపై ఆ నాయకత్వ నిషేధాన్ని తొలగించారు.**జట్టంతటికీ తెలుసు: ఖవాజా**తాజాగా తన ఆత్మకథ 'సర్‌లోన్'లో కొన్ని విషయాలను వెల్లడించిన ఉస్మాన్ ఖవాజా ఈ వివాదంపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. బంతి ఆకారాన్ని మార్చే ప్రయత్నం గురించి జట్టులోని బ్యాటర్లు, బౌలర్లు, సహాయక సిబ్బంది సహా అందరికీ తెలుసునని పేర్కొన్నాడు. ఇది కేవలం ముగ్గురు ఆటగాళ్లకు సంబంధించిన వ్యవహారం కాదని, జట్టులోని పలువురికి ఈ విషయం తెలిసి ఉందని వెల్లడించాడు. ఈ ఘటనపై అప్పట్లో జరిగిన విచారణలో తనను ప్రశ్నించలేదని కూడా ఆరోపించాడు.తాను కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ పక్కనే ఉన్నప్పటికీ విచారణలో తన వాంగ్మూలాన్ని తీసుకోకపోవడం ఆశ్చర్యం కలిగించిందని ఖవాజా పేర్కొన్నాడు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు బయటకు రావాలని, ముగ్గురు ఆటగాళ్లపైనే మొత్తం బాధ్యతను మోపడం సరైనది కాదని అభిప్రాయపడ్డాడు.**వార్నర్ ఏమన్నాడంటే..**ఖవాజా వ్యాఖ్యలపై స్పందించిన డేవిడ్ వార్నర్ సామాజిక మాధ్యమాల్లో వీడియో విడుదల చేశాడు. తన చిన్ననాటి స్నేహితుడైన ఖవాజాకు పూర్తి మద్దతు ప్రకటించాడు. ఆయన వెల్లడించిన విషయాలు పూర్తిగా నిజమని పేర్కొన్నాడు. ఎనిమిదేళ్లుగా ఈ అంశంపై తాను బహిరంగంగా మాట్లాడలేదని, ఇప్పుడు నిజాలు బయటకు రావాల్సిన సమయం వచ్చిందని తెలిపాడు.ఖవాజా విచారణలో భాగంగా వాంగ్మూలం ఇవ్వకపోవడాన్ని వార్నర్ ప్రశ్నించాడు. అసలు ఆయనను విచారించకుండా జరిగిన ప్రక్రియను సమగ్ర విచారణగా ఎలా పరిగణిస్తారని నిలదీశాడు. అప్పట్లో జరిగిన విచారణ తొందరపాటుతో, సరైన పద్ధతిలో సాగలేదని విమర్శించాడు. ఈ వ్యవహారంలో ఎవరినీ నిందించడం తమ ఉద్దేశం కాదని, వాస్తవాలు తెలుగులోకి రావడం, పారదర్శకత, బాధ్యతాయుతమైన విచారణ జరగడమే ముఖ్యమని పేర్కొన్నాడు.**క్రికెట్ ఆస్ట్రేలియా సమాధానం**మరోవైపు క్రికెట్ ఆస్ట్రేలియా మాత్రం గతంలో నిర్వహించిన విచారణపై తన వైఖరిని సమర్థించుకుంది. అప్పట్లో అందుబాటులోకి వచ్చిన సంబంధిత సమాచారాన్ని పరిశీలించిన తర్వాతే నిర్ణయాలు తీసుకున్నామని తెలిపింది. తమ విచారణలో వెల్లడైన అంశాలపై ఇప్పటికీ విశ్వాసం ఉందని స్పష్టం చేసింది. కొత్తగా ఏవైనా సంబంధిత ఆధారాలు అందిస్తే వాటిని పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంది.అప్పటి ఆస్ట్రేలియా కోచ్ డారెన్ లెమన్ కూడా ఖవాజా వ్యాఖ్యలతో విభేదించాడు. జట్టులోని ప్రతి ఒక్కరికీ ఈ వ్యవహారం గురించి తెలుసని తాను భావించడం లేదని పేర్కొన్నాడు. మరోవైపు అప్పటి ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్, నాథన్ లయన్ 2021లో విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ ప్రణాళిక గురించి తమకు తెలియదని స్పష్టం చేశారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అడుగడుగు అంతరం - మా పరుగు



నాగదుర్గ మజాకా.. తీన్మార్ డ్యాన్స్‌తో అదరగొట్టింది..

ప్రియదర్శి హీరోగా, సోషల్ మీడియా సెన్సేషన్ నాగదుర్గ నాయికగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న 'ఇదువు కాయితం'. వచ్చే నెల 11న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం నుంచి తాజాగా 'బారాత్ బీట్' మాస్ సాంగ్ విడుదలయ్యింది. కొత్త పెళ్లికూతురు గెటప్‌లో నాగదుర్గ వేసిన ఎనర్జిటిక్ తీన్మార్ స్టెప్స్ ప్రస్తుతం యూట్యూబ్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.సోషల్ మీడియాలో ఫోక్ సాంగ్స్ ద్వారా విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది నాగదుర్గ. ఇప్పటివరకు ఎన్నో పాటలలో కనిపించిన ఆమె ఇప్పుడు వెండితెరపై కథానాయికగా నందడి చేసేందుకు రెడీ అయ్యారు. ప్రియదర్శి హీరోగా, నాగదుర్గ కథానాయికగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఇదువు కాయితం. తెలంగాణ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమా పై ఇప్పటికే మంచి క్యూరియాసిటీ నెలకొంది. ఇదివరకు విడుదలైన పాటలు అటు యూట్యూబ్, ఇటు సోషల్ మీడియాలో దుమ్మురేపాయి. ఇక ఈ మూవీ పోస్టర్స్, గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలోనే దీపావళి సందర్భంగా ఈ సినిమాను మంచి మాస్ సాంగ్ రిలీజ్ చేసింది చిత్రయూనిట్. ఇందులో ఎప్పటిలాగే నాగదుర్గ డ్యాన్స్ ఇరగదీసింది. పెళ్లైన తర్వాత సాగే బారాత్ లో ప్రియదర్శికి రూలర్ ఇచ్చింది. సాంప్రదాయ పట్టు చీర ధరించి, తలపై తలపాగాతో కొత్త పెళ్లికూతురిగా నాగదుర్గ వేసిన మాస్ తీన్మార్ స్టెప్స్ యూత్ ని విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు 'సుకుమార్ రైటింగ్స్' , 'బన్నీ వాస్' సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. వంప్రియదర్శి హీరోగా, సోషల్ మీడియా సెన్సేషన్ నాగదుర్గ నాయికగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న 'ఇదువు కాయితం'. వచ్చే నెల 11న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం నుంచి తాజాగా 'బారాత్ బీట్' మాస్ సాంగ్ విడుదలయ్యింది. కొత్త పెళ్లికూతురు గెటప్‌లో నాగదుర్గ వేసిన ఎనర్జిటిక్ తీన్మార్ స్టెప్స్ ప్రస్తుతం యూట్యూబ్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.శేఖర్ రెడ్డి దొండపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సురేశ్ బొబ్బిలి అందించిన అదిరిపోయే జానపద బీట్స్, డ్రమ్స్ మోతకు తగ్గట్టుగా నాగదుర్గ వేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ పర్ఫార్మెన్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది.పల్లెటూరి వివాహ వేడుకల వాతావరణంలో సాగే ఈ పాటలో హీరో ప్రియదర్శి, ఇతర నటీనటుల హావభావాలు కూడా చాలా సహజంగా ఉన్నాయి. ఈ మాస్ సాంగ్ విడుదలైన తక్కువ సమయంలోనే యూట్యూబ్‌లో లక్షలాది వ్యూస్‌తో దూసుకుపోతూ ట్రెండింగ్‌లో నిలిచింది. అన్ని పూర్తి చేసుకుని ఈ చిత్రం డిసెంబర్ 11, 2026న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.



రామాయణ లాగే వారణాసి కూడా.. మహేష్ బాబు సినిమా కోసం రాజమౌళి మాస్టర్

రాజమౌళి దర్శకత్వంలో , మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'వారణాసి' సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయింది. ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా, ప్రపంచంలోని పలు భాషల్లోకి డబ్ చేస్తున్నారు. అంతేకాకుండా, ఈ చిత్రానికి ప్రపంచ స్థాయి వీఎఫ్ఎక్స్ (ఎఫెక్ట్స్) మరియు ఇతర సాంకేతికతలను జోడిస్తున్నారు. పీటర్‌హెయిత్ పాటు, సినిమా పంపిణీ, ఇతర మార్కెటింగ్ ప్రక్రియలు కూడా ప్రారంభమయ్యాయి. ప్రపంచ సినిమా పరిశ్రమలోని ఒక దిగ్గజ సంస్థ 'వారణాసి' సినిమా విడుదల హక్కుల కొనుగోలుకు ఆసక్తి చూపించినట్లు సమాచారం. 'వారణాసి' ప్రపంచ సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం. భారతీయులే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు కూడా ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలతో విదేశాల్లోనూ జక్కన్న సినిమాలకు మంచి క్రేజ్ ఏర్పడింది. ఇప్పుడు వారణాసి కూడా అంతకు మించి ఆడుతుందని సినిమా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో వారణాసి సినిమా విడుదల హక్కులను కొనుగోలు చేయడానికి పెద్ద పెద్ద కంపెనీలు క్యూలో ఉన్నాయి. ముఖ్యంగా, ప్రపంచ సినీ రంగంలో గొప్ప పేరు సంపాదించిన అతిపెద్ద నిర్మాణ, పంపిణీ సంస్థ అయిన సోనీ కూడా ఈ పరునలో ఉండడం గమనార్హం ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా నిర్మాణ, పంపిణీ మరియు ఆడియో సంస్థ అయిన సోనీ, ఇప్పుడు 'వారణాసి' సినిమా విదేశీ విడుదల హక్కులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపింది. ఇటీవల, ఇదే సోనీ సంస్థ 'రామాయణం' అనే భారతీయ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేసింది. భారతదేశంలో సహా ప్రపంచవ్యాప్తంగా సుమారు 50 వేల స్క్రీన్లలో ఈ చిత్రం విడుదల కాగా, దీనికి ప్రధాన కారణం సోనీ పంపిణీ సంస్థే. ఇప్పుడు 'వారణాసి' చిత్రాన్ని కూడా సోనీ సంస్థ పంపిణీ చేయాలని నిర్ణయించుకుంది దీనిపై ఇప్పటికే చిత్ర నిర్మాతలతో మాట్లాడి పంపిణీ హక్కులను కొనుగోలు చేయడానికి ఆసక్తిని వ్యక్తం చేసింది. ఒకవేళ సోనీ 'వారణాసి' చిత్రాన్ని పంపిణీ చేస్తే, భారతదేశంలోని మరే ఇతర సినిమాకు లేని విధంగా ఇది భారీ స్థాయిలో విడుదల అవుతుంది. 'వారణాసి' భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటి. ఈ సినిమాను భారతదేశం, అంటార్కిటికా,



'ఇట్లు అర్జున' నాగార్జునకు బాగా నచ్చింది.

కింగ్ నాగార్జున సమర్పణలో తెరకెక్కుతున్న చిత్రం 'ఇట్లు అర్జున'. అనీష్ హీరోగా పరిచయం అవుతుండగా, అనన్వర రాజన్ కథానాయికగా నటిస్తున్నారు. మహేష్ ఉప్పల ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దర్శకుడు వెంకీ కుడుముల ఈ సినిమాతో నిర్మాతగా కూడా పరిచయం అవుతున్నారు. అయన కొత్తగా ప్రారంభించిన వాట్ నెక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. 'ఇట్లు అర్జున' నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.నిర్మాతగా మీ మొదటి సినిమాగా 'ఇట్లు అర్జున' కథను ఎంచుకోవడానికి కారణమేమిటి?-ఒక మంచి కథతో నిర్మాణ రంగంలోకి రావాలని ఎప్పటి నుంచో ఉండేది. డైరెక్టర్ మహేష్ చెప్పిన ఈ కథ నాకు చాలా నచ్చింది. చాలా ఇంట్రెస్టింగ్ స్టోరీ ఇది. నా తొలి నిర్మాణానికి బాగుంటుందనిపించింది.అనీష్ మీకు ఎలా పరిచయమయ్యారు?-అనీష్ నాకు ఎప్పటి నుంచో పరిచయం. తనకి నా సినిమాలంటే ఇష్టం. నా ఆఫీస్‌కి తరచూ వస్తుండేవారు. మేము సినిమాల గురించి మాట్లాడుకుంటూ ఉండేవాళ్లం.తను సినిమా కోసం చాలా కష్టపడతాడు. ఒక రోజులో దాదాపు నటన కోసం, డ్యాన్స్ కోసం, యాక్షన్ కోసం చాలా సమయం కేటాయిస్తాడు. ఈ కథకు డ్రైవ్ హీరో అయితే బాగుంటుందనిపించింది. ఇది మూగవాడి క్యారెక్టర్. సో, ఇదివరకు తెలిసిన క్యారెక్టర్ అయితే ఆడియన్స్ కనెక్ట్స్ అవుతారో లేదో తెలియదు. అందుకే డ్రైవ్‌గా ఉంటుందని అనీష్‌ను తీసుకోవడం జరిగింది. అలాగే అనన్యరాకి కథ చెప్పాం. తనకి కూడా చాలా నచ్చింది.
-అనీష్ యాక్షన్ చాలా అద్భుతంగా చేశాడు. ఎక్కడా మేము డూప్‌ను ఉపయోగించలేదు. యాక్షన్ అంతా తనే స్వయంగా చేశాడు. అనీష్ కోసం నా డైరెక్షన్‌లో ఒక సినిమా చేసే ఆలోచన కూడా ఉంది.-ఈ సినిమాకు నేను నిర్మాతగా కొత్త, డైరెక్టర్ కొత్త, హీరో కొత్త. ఇలా అందరం కొత్తవాళ్లం కాబట్టి ఒక టీమ్ వర్క్‌లాగా ఈ సినిమా

సాయి పల్లవి చేతికి ఉండే ఈ మాల ప్రత్యేకత ఏంటో తెలుసా?



దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సాయి పల్లవికి ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మేకప్ కంటే సహజత్వానికే ప్రాధాన్యమిస్తూ, సినిమల ఎంపికలోనూ తన దైన రారిలో వెళుతోన్న ఈ బ్యూటీకి కోట్ల మంది అభిమానులు ఉన్నారు. కేవలం అందం, అభినయంతోనే కాదు.. తన వ్యక్తిత్వంతోనూ ప్రేక్షకులు, అభిమానుల మనసులు గెల్చుకుంది అందాల తార. సౌత్ లో నెంబర్ వన్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలుగుతోన్న సాయి పల్లవి ఏక్ దిన్ సినిమాతో బాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. అయితే ఈ సినిమా పెద్దగా ఆడలేదు. కానీ ఎప్పటిలాగే తన యాక్టింగ్ తో ఆడియెన్స్ ను మెస్మరైజ్ చేసింది లేడీ పవర్ స్టార్. ఇక ఇప్పుడు 'రామాయణ' సినిమాతో నేషనల్ వైడ్ గా ట్రెండ్ అవుతోంది సాయి పల్లవి. సీతమ్మ పాత్రలో అమె అందం, అభినయానికి అందరూ ముగ్ధులవుతున్నారు. సినిమాల సంగతి పక్కన పెడితే.. ఇతర సెలబ్రిటీలతో పోలిస్తే సాయి పల్లవి లైఫ్ స్టైల్ కూడా చాలా డిఫరెంట్ గా ఉంటుంది. స్టార్ సెలబ్రిటీ అయినా సింపుల్ గా ఉంటుంది అందాల తార. అలాగే ఆమెకు దైవ చింతన ఎక్కువ. ఇదిలా ఉంటే కెరీర్ మొదటి నుంచే సాయి పల్లవి చేతిలో ఓ రుద్రాక్ష కన్పిస్తుంటుంది. ఆన్ స్క్రీన్ అయినా, ఆఫ్ స్క్రీన్ అయినా ఈ జపమాల న్యాచురల్ బ్యూటీ చేతికి ఉండాల్సిందే. రీసెంట్ గా రామాయణ సినిమా ప్రమోషన్లలోనూ చేతిలో రుద్రాక్ష పట్టుకుని కన్పించడం అందరి దృష్టిని ఆకర్షించాలా డిఫరెంట్ గా ఉంటుంది. స్టార్ సెలబ్రిటీ అయినా సింపుల్ గా ఉంటుంది అందాల తార. అలాగే ఆమెకు దైవ చింతన ఎక్కువ. ఇదిలా ఉంటే కెరీర్ మొదటి నుంచే సాయి చిది సాయి పల్లవి. మరి దీని వెనుక ఉన్న సీక్రెట్ ఏంటో తెలుసా?



కొత్త బాధ్యతల్లో బిగ్‌బాస్ విన్నర్ కౌశల్.. ఏకంగా అంతర్జాతీయ స్థాయిలో

అంతర్జాతీయ స్థాయిలో గత 25 సంవత్సరాలుగా విశేష గుర్తింపు, ప్రజాదరణ పొందిన ప్రతిష్టాత్మక 'మిస్ అండ్ మిస్టర్ ప్లానెట్' అంతర్జాతీయ అందాల పోటీలకు భారతదేశం, అమెరికా నేషనల్ డైరెక్టర్‌గా ప్రముఖ నటుడు, మోడల్, బిగ్‌బాస్ తెలుగు సీజన్-2 విజేత కౌశల్ మండ ఎంపిక కావడం భారతీయులందరికీ గర్వకారణమని పలువురు అభినందిస్తున్నారు. మోడలింగ్, ఫ్యాషన్, నటన రంగాల్లో సుమారు 30 సంవత్సరాల అపార అనుభవం కలిగిన కౌశల్ ఇప్పటివరకు వేలాది మోడలింగ్ షూట్స్‌లో పనిచేయడంతో పాటు, 3,000 మందికి పైగా మోడల్స్‌కు శిక్షణ అందించారు. అంతేకాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో ఫ్యాషన్ షోలు, ప్రకటనలు, అందాల పోటీలతో ఆయనకు విశేష అనుబంధం ఉంది. ఇంతటి అనుభవం, ప్రతిభ కలిగిన కౌశల్ మండకు రెండు దేశాల నేషనల్ డైరెక్టర్ బాధ్యతలు అప్పగించడం విశేషం. నేషనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే భారతదేశంతో పాటు అమెరికాలోని ప్రతిభావంతులైన మోడల్స్‌ను గుర్తించి, వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించి, ప్రపంచ వేదికపై ఆయా దేశాలకు ప్రాతినిధ్యం వహించేలా తీర్చిదిద్దే బాధ్యతను కౌశల్ మండ చేపట్టారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా వచ్చిన అనేకమంది అభ్యర్థుల ఫొటోలు, వివరాలను పరిశీలించి, కఠినమైన స్క్రూటినీ అనంతరం ప్రతిభావంతులను ఎంపిక చేశారు.భారతదేశం తరపున ఎంపికైనవారు:
ఈషాన్ యెల్లే (19 సంవత్సరాలు): ఆరడుగుల రెండు అంగుళాల ఎత్తు కలిగిన ఈషాన్‌ను మిస్టర్ ప్లానెట్ పోటీలకు ఎంపిక చేశారు. శారీరకంగా, మానసికంగా మోడలింగ్ రంగానికి ఎంతో అనుకూలమైన ప్రతిభ కలిగిన ఈషాన్, ఇటీవల నిర్వహించిన మిస్టర్ టీన్స్ సౌత్ ఇండియా పోటీల్లో ఫస్ట్ రన్నరప్‌గా నిలిచాడు. తన ప్రతిభ, వ్యక్తిత్వం, ఫిట్‌నెస్‌తో అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి మంచి పేరు తీసుకురాగలదనే నమ్మకంతో కౌశల్ మండ ఆయనను ఎంపిక చేశారు.అక్షిత నీలకంఠ: హైదరాబాద్‌కు చెందిన మెడికల్ విద్యార్థిని అక్షిత నీలకంఠను మిస్ ప్లానెట్ పోటీలకు భారతదేశం తరపున ఎంపిక చేశారు. ఇటీవల జరిగిన మిస్ టీన్స్ సౌత్ ఇండియా పోటీల్లో విజేతగా నిలిచిన



ఓటీటీలో రీసెంట్ సూపర్ హిట్ 'గరివిడి లక్ష్మి

ఈ ఏడాది దసరాకు చాలా సినిమాలే వచ్చాయి. రజనీకాంత్ జైలర్ 2, విజయ్ దేవరకొండ రణబాలి వంటి పెద్ద సినిమాలతో పాటు అనుపమ పరమేశ్వరన్ క్రేజీ కల్యాణం, ఆనంది గరివిడి లక్ష్మి వంటి సినిమాలు కూడా ఆడియెన్స్ ను అలరించాయి. అయితే వీటిలో గరివిడి లక్ష్మి అందరి దృష్టిని ఆకర్షించింది. ఉత్తరాంధ్ర జానపద కళారూపమైన బుర్రకథకు ప్రాణం పోసిన దిగ్గజ కళాకారిణి రెడ్డి విజయలక్ష్మి (గరివిడి లక్ష్మి) జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. తెలుగమ్మాయి ఆనంది లీడ్ రోల్ లో నటించింది. ఎలాంటి అంచనాలు లేకుండా దసరా కానుకగా రిలీజైన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. జైలర్ 2, రణబాలి వంటి స్టార్ హీరోల సినిమాలను తట్టుకుని మరీ మంచి కలెక్షన్లు రాబట్టింది. గౌరి నాయుడు జమ్ము తెరకెక్కించిన గరివిడి లక్ష్మి సినిమాలో ఆనంది టైటిల్ రోల్ పాత్రలో అద్భుతంగా నటించింది. అలాగే ఆమెతల్లి పాత్రలో సీనియర్ హీరోయిన్ రాశి తన యాక్టింగ్ తో మెప్పించారు. వీరితో పాటు వీకే నరేష్, రాగ్ మయూర్, శరణ్య ప్రదీప్, అంకిత్ కొయ్య, మీసాల లక్ష్మణ్, కంచరపాలెం కిషోర్, కుశాలిని తదితరులు ఈ మూవీలో వివిధ పాత్రలు పోషించారు. థియేటర్లలో సంచలన విజయం సాధించిన ఈ సినిమాను ఓటీటీలో మాదాలి చాలా మంది ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో గరివిడి లక్ష్మి ఓటీటీ స్ట్రీమింగ్ కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ గా మారింది.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224